

19 వ వసంతంలోకి ...

# సూర్య

www.suryaa.com

ఏలూరు జిల్లా పశ్చిమ గోదావరి జిల్లా

గురువారం,23 అక్టోబర్ 2025

8 పేజీలు


# భీమవరం డిఎస్‌పి మంచి అధికారి

### పేకాట శిబిరాలపై దాడులు చేస్తున్నందుకే పవన్‌కు ఫిర్యాదులు వెళ్ళుంటాయి
### డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణంరాజు వ్యాఖ్యలు



**విశాఖపట్నం/భీమవరం,మేజర్‌న్యూస్ :** డిప్యూటీ స్పీకర్ కనుమూరి రఘురామ కృష్ణంరాజు భీమవరం డిఎస్‌పి జయ సూర్యవ్యవహారంపై బుధవారం విశాఖపట్నం పర్యటనలో విలేకరులు అడిగిన ప్రశ్నలకు డిప్యూటీ స్పీకర్,ఉండి శాసనసభ్యులు రఘురామ కృష్ణంరాజుజవాబు చెప్పారు. సందర్భంగా ఆయన ఆయన కీలక వ్యాఖ్యలు చేశారు.భీమవరం డీఎస్పీ జయసూర్య ఓమంచి అధికారి అని,ఆయన గురించి డిప్యూటీ సీఎం పవన్‌కు ఎవరేం చెప్పారో నాకు తెలీయదని అన్నారు. డీఎస్పీకి మంచి ట్రాక్ రికార్డు ఉందని, ఆయన పేకాట శిబిరాలపై దాడులు చేస్తున్నందుకే ఈ విధంగా ఫిర్యాదు చేసి ఉంటారని భావిస్తున్నట్టు పేర్కొన్నారు. ఉండి లో ఎటువంటి పేకాట శిబిరాలు లేవని ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.అవును పేకాటఆడనని,దానిని సమర్థించనని అన్నారు. అయితేగోదావరి జిల్లాల్లో పేకాట ఆడటం అనేది సహజం అని,13 ముక్కలాట నేరం కాదని సుప్రీం కోర్టుకూడా తీర్పు ఇచ్చిందని వివరించారు. అయినా పేకాటపై కూటమి ప్రభుత్వం ఉక్కుపాదం మోపిందని, కొంతకాలంగా భీమవరం చుట్టు పక్కల ప్రాంతాల్లోపేకాట లాంటి జూదాలు జరగడం లేదని పేర్కొన్నారు.

## డిప్యూటీ సీఎం పవన్ ఆదేశాలతో డిఎస్పిపై విచారణ

### జిల్లా ఎస్‌పి నయీమ్ అస్మి వెల్లడి



**భీమవరం,మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తనకు ఫోన్ చేసి మాట్లాడారని జిల్లా ఎస్‌పి అద్నాన్ నయీమ్ అస్మి తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ భీమవరం డిఎస్పి ఆర్.జయసూర్యపై పలు ఆరోపణలు ఉన్నాయని పవన్ కళ్యాణ్ వెల్లడించారని,వెంటనే డిఎస్పిపై విచారణ చేపట్టామని ,విచారణ అనంతరం నివేదికను ప్రభుత్వానికి పంపిస్తామన్నారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు ఎవరు పాల్పడినా చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటా మని, జిల్లాలో గ్యాంబ్లింగ్,పేకాట క్లబ్‌లు, జూదాలు ఎక్కడైనా జరిగితే నేరుగా తనకు ఫిర్యాదు చేయవచ్చునని జిల్లా ఎస్పీ అస్మి వెల్లడించారు.

# ధాన్యం కొనుగోలులో జిల్లా మొదటి స్థానంలో నిలిచేలా కృషి

### 4లక్షలు 50 వేలు మెట్రిక్ టన్నులకు ముందస్తుగా ప్రణాళికలు సిద్ధం చేయాలి





**ఏలూరు,మేజర్‌న్యూస్:** స్థానిక డిసియంయస్ ఫంక్షన్ హాల్లో బుధవారం జిల్లా పౌరసరఫరాలు శాఖా అధ్వర్యంలో ఖరీఫ్ 2025- 26 ధాన్యం కొనుగోలుపై సంబంధిత సిబ్బందికి అవగాహన సదస్సు సాంకేతిక శిక్షణ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి, జిల్లా జాయింటు కలెక్టర్ యం.జె.అభిషేక్ గౌడ్ అధ్యక్షతన జరిగింది. ముందుగా పవర్ పాయింటు ప్రజెంటేషన్ ద్వారా 2025-26 ఖరీఫ్‌కు సంబంధించిన ధాన్యం కొనుగోలు ప్రక్రియను, టెక్నికల్ అంశాలను టెక్నికల్ బృందం సిబ్బందికి క్షుణ్ణంగావివరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఇక్కడ ఉన్న వారు అంతా గత ధాన్యం కొనుగోలు ప్రక్రియలో అనుభవం ఉన్నవారేనని,కొంతమంది క్రొత్త వారు ఎవరైనా ఉన్న పూర్తి అవగాహన పొందాలని అన్నారు. మరల వారికి ప్రత్యేకంగా శిక్షణ తరగతులు నిర్వహించాలని అన్నారు. గత సంవత్సరం కన్నా ఈ సంవత్సరం 1లక్ష మెట్రిక్‌టన్నులుటార్గెట్ అదనమని, ప్రతి రైతుకు అవగాహన కల్పించాలని, ప్రతి రైతు తాము పండించినపంటకు గిట్టుబాటు ధరపొందేం దుకుధాన్యం కొనుగోలుకేంద్రాలకు వచ్చేలా అధికారు లు ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు.ప్రతి రైతుసేవా కేంద్రంల్లో గోనెసంచులు,టార్పాన్లు రైతులకు అందుబాటులో ఉండేలాచర్యలు తీసుకోవాలని అన్నారు. రైతుసేవా కేంద్రం నుంచి జారీ చేసిన కూపన్లు ఆధారంగా మాత్రమే ధాన్యం సేకరణ జరుగుతుందని స్పష్టం చేశారు. ధాన్యం అమ్మిన 48 గంటల్లోగా రైతుల బ్యాంకు ఖాతాలో జమ అవుతుందని, ఏవరికైనా సమస్యలు, ఆలస్యం అయిన టోల్ ఫ్రీనెంబర్లకు సంప్రదించవచ్చునని తెలిపారు. కూపన్లు,షెడ్యూల్‌వివరాలు,చెల్లింపు,రవాణా సదుపాయాలు పూర్తిస్థాయిలో పర్యవేక్షించాలని అన్నారు. గత ధాన్యం కొనుగోలు, యూరియా పంపిణీలో జిల్లా వ్యవసాయశాఖచాలా బాగా పనిచేసిందని, అభినంద నీయమని అదే స్ఫూర్తితో అధికారులు సమన్వయం తో పనిచేసి ఖరీఫ్ ధాన్యం కొనుగోలును విజయ వంతం చెయ్యాలని అన్నారు.జిల్లా జాయింట్ కలెక్టర్ యం.జె. అభిషేక్ గౌడ్ మాట్లాడుతూ రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వచ్చేలా అధికారులు, సిబ్బంది కలిసికట్టుగా పనిచేసి లక్ష్యాలను అధిగమించాలని అన్నారు. ఖరీఫ్ సీజన్ 2025- 26 రైతులకు కనీస మద్దతు ధరఒక క్వింటాలు సాధరణ రకం రూ.2,369,గ్రేడ్ ఏరకం

తరువాయి 2లో..

# అటవీ చట్టాల అమలులో పాలకుల నిర్లక్ష్యం

### గిరిజనుల సమస్యల పరిష్కారం అయ్యేవరకు సిపిఐ అండ
### జాతీయ కార్యదర్శి కె.రామకృష్ణ






**బుట్టాయిగూడెం,మేజర్‌న్యూస్:** గిరిజనేతరులు ఇచ్చే కాసులకు కక్కుర్తి పడి గిరిజన చట్టాలను తుంగలోకి తొక్కుతున్నారని సిపిఐ జాతీయ కార్యదర్శి కె.రామకృష్ణ విమర్శించారు. పోడు భూములకు పట్టాలు,వలస గిరిజనులకు కుల ధ్రువీకరణ పత్రాలు ఇవ్వాలని కోరుతూ సిపిఐ ఏలూరు జిల్లా సమితి ఆధ్వర్యంలో మండలంలోని కోట రామచంద్రపురం ఐటీడీఏ వద్ద బుధవారం నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ గిరిజన సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు కారం దారయ్య అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న రామకృష్ణ మాట్లాడుతూ దశాబ్దాల తరబడి గిరిజనులు పోడు వ్యవసాయం చేసుకుంటున్నారని తెలిపారు. అటవీ హక్కుల చట్టం వచ్చి నేటికి

తరువాయి 2లో..

# ప్రతి వ్యక్తి ఆరోగ్యంగా మెలగాలన్నదే కూటమి ప్రభుత్వ లక్ష్యం

### రూ.1కోటి 70 లక్షలతో మంచి నీటి సరఫరా
### పనులను ప్రారంభించిన మంత్రి రామానాయుడు





**పాలకొల్లు,మేజర్‌న్యూస్:**ప్రతి వ్యక్తి ఆరోగ్యంగా మెలగాలన్నదే కూటమి ప్రభుత్వ ప్రాధాన్యతని...ఆ ఉద్దేశంతోనే పాలకొల్లు పట్టణ వాసులకు తాగునీటి కష్టాలు తీర్చడంతో పాటు సురక్షిత తాగునీరు అందించేందుకు ప్రత్యేక దృష్టి పెట్టినట్లు రాష్ట్ర జలవనరుల శాఖమంత్రిడాక్టర్ నిమ్మల రామానాయుడు అన్నారు. మున్సిపల్ వాటర్‌వర్క్సనందు రూ.1కోటి 70లక్షలతో పలు మంచినీటి సరఫరా అభివృద్ధి పనులను కూటమి నాయకులతో కలిసి మున్సిపల్ వాటర్‌వర్క్స నందు 40లక్షలతో జనరేటర్, మరో 40 లక్షలతో వాటర్ పంప్ హౌస్, మరో 89.51 లక్షలతో ఏరియాటర్స్ పనులకు ప్రారంభోత్సవం చేశారు.ఈసందర్భంగా మంత్రి రామానాయుడు మాట్లాడుతూ పట్టణ వాసులకు తాగునీటి

తరువాయి 2లో..

# అటవీ చట్టాల అమలులో పాలకుల నిర్లక్ష్యం

**మొదటిపేజి తరువాయి**

19 సంవత్సరాలైనా గిరిజనులకు పట్టాలు ఇవ్వడంలో పాలకులు మీన మేషాలు లెక్కిస్తున్నారని విమర్శించారు. గిరిజనుల సాగు చేసుకుంటున్న భూములకు హక్కు పత్రాలు ఇస్తామని పాలకులు ఇస్తున్న హామీలు నీటి మూటలుగానే మిగిలిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. పోలవరం ప్రాజెక్టు నిర్వాసితులు త్యాగధనులని నినాదాలు పాలకుల ప్రకటనలకే పరిమితమయ్యాయని, ప్రాజెక్టు కోసం సర్వం త్యాగం చేసిన నిర్వాసితులకు పరిహారం చెల్లించడంలో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్య వైఖరి ప్రదర్శిస్తున్నాయని మండిపడ్డారు. పోలవరం ప్రాజెక్ట్ 45.72 మీటర్ల ఎత్తులో నిర్మించాలని గతంలో డిజైన్ చేసి ఉండగా, ప్రస్తుతం ప్రాజెక్టు ఎత్తును 41.15 కుదించి నిర్వాసితులకు నష్టపరిహారాన్ని తగ్గించాలని కేంద్రం దుష్టపన్నాగం పన్నుతుందని ధ్వజమెత్తారు. ప్రాజెక్టు ఎత్తు 45.72మీటర్లకు నిర్మాణం చేసి, మొత్తం నిర్వాసిత కుటుంబాలకు న్యాయమైన పరిహారం చెల్లించే వరకు ఎర్రజెండా అండగా ఉంటుందన్నారు. కుక్కునూరు, వేలేరుపాడు మండలాలలో దశాబ్దాల క్రితం వలస వచ్చిన గిరిజనులకు కుల ధ్రువీకరణ పత్రాలు ఇవ్వడంలో రెవెన్యూ అధికారులు తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని,ఈ కారణంగా వలస గిరిజనులు అనేక సంక్షేమ పథకాలకు దూరం అవుతున్నారని రామకృష్ణ ఆందోళన వ్యక్తం చేశారు.

ఉభయ రాష్ట్రాలకు అనుబంధంగా ఉన్న పెదవాగు ప్రాజెక్టు తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వాలు సమన్వయంతో ప్రాజెక్ట్ నిర్మాణం పూర్తి చేసే విధంగా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యురాలు, పార్టీ ఏలూరు జిల్లా ఇన్చార్జి అక్కినేని వనజ మాట్లాడుతూ పోడు భూములకు పట్టాలు పంపిణీ చేయాలని అనేక దఫాలుగా ఇదే ఐటిడిఏ కి వచ్చి వినతి పత్రాలు అందించామని, అధికారులు మాత్రం పెడ చెవిని పెట్టారని విమర్శించారు. సిపిఐ రాష్ట్ర కార్య వర్గ సభ్యులు డేగా ప్రభాకర్ మాట్లాడుతూ అటవీ భూములపై ఆధారపడి జీవిస్తున్న గిరిజనులకు హక్కుపత్రాలు అందజేయడం ద్వారా గిరిజనుల జీవన ప్రమాణాలు మెరుగుపడతాయ న్నారు. సిపిఐ ఏలూరు జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య మాట్లాడుతూ పోడు భూములకు పట్టాలు పంపిణీ చేయాలని కోరుతూ వేలాదిమంది గిరిజనులు వ్యయ ప్రయాసలు పడి దరఖాస్తులు చేసుకున్నా నేటికీ వాటిని పరిశీలించలేదని విమర్శించారు. సిపిఐ ఏలూరు జిల్లా సహాయ కార్యదర్శి బండి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ పోలవరం ప్రాజెక్టుపై ఉన్న శ్రద్ధ నిర్వాసితుల పట్ల లేదన్నారు.

ఈ నిరసన కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ గిరిజన సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు కారం దారయ్య, ఏఐటీయూసీ గౌరవాధ్యక్షులు చలసాని వెంకట రామారావు,సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బాడిస రాము,కొన్నే లక్ష్మయ్య,జేవి రమణ రాజు మాట్లాడారు. అనంతరం ఐటీడీఏ పీవో కు పోడు భూముల,కుల ధ్రువీకరణ దరఖాస్తులు అందజేశారు. ఈ సందర్భంగా ఐటీడీపీఓ రాములు నాయక్ మాట్లాడుతూ తన పరిధిలో ఉన్న సమస్యలను తక్షణం పరిష్కారం చేస్తానని,కేంద్రం పరిధిలో ఉన్న సమస్యల పరిష్కారానికి ప్రతిపాదనలు పంపి చర్యలు చేపట్టవలసిందిగా కోరుతూ సిఫారసు చేస్తానని హామీ ఇచ్చారు. ఈ నిరసన కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎండీ మునీర్, సిపిఐ బుట్టాయిగూడెం మండల కార్యదర్శి చోడెం దుర్గ,కామవరపుకోట మండల కన్వీనర్ టీవీఎస్ రాజు, కొయ్యలగూడెం కార్యదర్శి తాడిగడప ఆంజనేయరాజు,ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య ఏలూరు జిల్లా అధ్యక్షురాలు వరకా శ్యామల, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కూరాకుల బాబురావు, సహాయ కార్యదర్శులు గొలిమే బాల యేసు,మడిమి కామయ్య, సిపిఐ నాయకులు బేతికిషోర్, ఉయికే చంద్రం, కొప్పుల నాగరాజు, రామవరం సర్పంచ్ పిట్టా ప్రసాద్,తదితరులు పాల్గొన్నారు.

## క్వారీలో ప్రాణాలు కోల్పోయినగిరిజనుడు మృతిపై జ్యుడీషియల్ ఎంక్వైరీ జరపాలి

**- అక్రమంగా క్వారీ నిర్వహిస్తున్న వ్యక్తులపై క్రిమినల్ కేసు నమోదు చేసి క్వారీని సీజ్ చేయాలి**

**- ఆదివాసి గిరిజన సంఘం డిమాండ్**



**రాజవొమ్మంగి, మేజర్ న్యూస్ :** గొంటువానిపాలెం నల్లగొండ మెటల్ క్వారీలో ప్రాణాలు కోల్పోయిన గిరిజనుడు మృతిపై జ్యుడీషియల్ ఎంక్వైరీ జరపాలని, అలానే అక్రమంగా కార్య నిర్వహిస్తున్న వ్యక్తులపై క్రిమినల్ కేసు నమోదు చేసి క్వారీని సీజ్ చేయాలని ఆదివాసి గిరిజన సంఘం డిమాండ్ చేసింది. రంపచోడవరంనియోజకవర్గం పరిధిలో అడ్డతీగల మండలం, గొంటువాని పాలెం, నల్లకొండ మెటల్ క్వారీలో రోజువారి కూలిగా పనిచేస్తున్న గంగంపాలెం గ్రామానికి చెందిన వ్యక్తిపై మట్టిపడి మృతిచెందిన సంఘటనపై జ్యుడీషియల్ ఎంక్వైర్ నిర్వహి ంచాలని, చనిపోయిన కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాల ఆదుకోవాలని,లీజ్ అయిపోయినప్పటికీ కూడా అక్రమంగా బీనామీ పేర్లతో నిర్వహిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని, గిరిజన సంఘం మండల కార్యదర్శి కొండ్ల సూరిబాబు బుధవారం డిమాండ్ చేశారు. రోజువారి కూలిగా పనిచేస్తున్న ఒక గిరిజనుడు మృతికి కారకులైన వారి పైన అట్రాసిటీ కేసు నమోదు చేయాలని,తక్షణమే క్వారీని సీజ్ చేయాలని, జరిగిన సంఘటనపై స్థానిక ఎమ్మెల్యే స్పందించాలని డిమాండ్ చేశారు. గొంటువనిపాలెం, నల్లకొండ మెటల్ క్వారీ అక్రమ మైనింగ్ ఫారెస్ట్ భూమిలో ఎటువంటి అనుమతులు లేకుండా చట్ట విరుద్ధంగా నడుస్తుందని దీని మీద ఇప్పటికే అనేక వివాదాలు నడుస్తున్నప్పటికీ ప్రభుత్వం కానీ,రెవెన్యూ, ఫారెస్ట్ డిపార్ట్మెంట్ ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం,పలు అనుమానాలు తావిస్తుందన్నారు. మైనింగ్ అధికారులు, ఆక్రమ మైనింగ్ దారులకు సహకరిస్తున్నారని అందుకో సమే గిరిజన చట్టాలు విరుద్ధంగా లీజ్ కాల పరిమితి అయిపోయి నప్పటికీ ప్రభుత్వానికి రావలసిన ఆదాయాన్ని గండికొడుతూ మైనింగ్‌ని దర్జాగా దోచుకుంటున్నారని ఆరోపించారు. ఈ విషయంపై ప్రభుత్వం తక్షణం స్పందించాలని డిమాండ్ చేశారు.ఆక్రమ మైనింగ్ ద్వారా గిరిజన ప్రాంతంలో కోట్లు కొల్ల గొడుతున్న గిరిజన ప్రాంతాల అభివృద్ధికి, రోడ్లు వేయడానికి మాత్రం ప్రభుత్వం పట్టించుకోకపోవడం దురదృష్టకరమని ఇప్పటికైనా ప్రభుత్వం, అలాగే మైనింగ్ అధికారులు జరిగిన సంఘటనపై పూర్తిస్థాయి విచారణ జరిపి బాధితులకు న్యాయం చేయకపోతే ప్రత్యక్ష ఆందోళన చేపడతామని హెచ్చరించారు.

# డీఆర్ చెల్లింపులో వాయిదాలు సరికాదు



**ధవళేశ్వరం, మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వోద్యోగులకు, విశ్రాంత ఉద్యోగులకు ఒక కిస్తీ కరువుబత్యం అక్టోబర్ నెల వేతనం నుండే నగదుగా పొందేందుకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడం ధవళేశ్వరం పెన్షనర్స్ అసోసియేషన్ అద్యక్షుడు యర్రమోతు ధర్మరాజు సంఘ సమావేశం లో ప్రభుత్వానికి క్రుతజ్ఞతలు తెలియజేశారు, అయితే గత ఇరవై ఒక్క నెలల బకాయిలు వచ్చే ఏడాది ఏప్రిల్ నుండి ఆపై ఏడాది (2027) ఫిబ్రవరి వరకు నాలుగు వాయిదాలుగా చెల్లిస్తాననడం విశ్రాంత ఉద్యోగుల ఇబ్బందులను పరిగణనలోనికి తీసుకున్న దాఖలాలు కనిపించడం లేదని ధర్మరాజు ఆవేదన వ్యక్తం చేశారు, ఇప్పటికే మరో మూడు కిస్తీలు బకాయిలున్నాయి, ప్రస్తుత డీ ఆర్ చెల్లించే లోపు మరో మూడు విడతలు పేరుకు పోతాయి, చాలా మంది పండువటాకులు (విశ్రాంతి ఉద్యో గులు) రాలిపోతున్నాయి, ప్రభుత్వం అల్పాదాయ, అణగారిన వర్గాల సంక్షేమం కొరకు ఏటా వేలాదికోట్ల రూపాయలు వెచ్చిస్తోంది, ప్రజల కోసం ముప్పైఏళ్ళ పైబడి ప్రభుత్వ పథకాలను అమలుచేయుటలో నిరం తరం శ్రమించిన సంగతి ప్రభుత్వానికి తెలియనిదికాదు, ప్రజల సంక్షేమం మాదిరిగా విశ్రాంత ఉద్యోగులను పరిగణనలోనికి తీసుకో వాలి, వృద్ధాప్యంలో వైద్య, ఇతర ఖర్చులతో వచ్చే పెన్షన్‌కు ఖర్చులకు పొంతన లేకుండా ఉంది, కావున పెన్షనర్ల కరువు బత్యం కిస్తీలను వాయిదాల పద్దతిలో కాకుండా నగదుగా చెల్లించాలని ధవళేశ్వరం పెన్షనర్స్ అసోసియేషన్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది, ఈ సమావేశంలో ప్రధాన కార్యదర్శి దువ్వూరి కామేశ్వరశర్మ, కోశాధికారి ఉర్రింకల సత్యనారా యణ, ప్రొఫెసర్ ఐ.వి.సుబ్బారావు, నల్లి విజయమోహన్, విన్నకోట సాంబశివరావు, డిఎజెబి ప్రసాద్, బండారు రవీంద్ర, రంగా రావు, కేశవరావు, అప్పారావు, సుబ్బారావు, సూర్యారావు, సత్యనారా యణ, బొమ్మా రాములు, సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలులో జిల్లా మొదటి స్థానంలో నిలిచేలా కృషి

**మొదటిపేజి తరువాయి**

రూ.2389 అందించి నేరుగా రైతులు బ్యాంకు ఖాతాలో జమచేయడం జరుగు తుందని, పూర్తి సమాచారాన్ని రైతులకు తెలియజెయ్యాలని సూచించారు. ధాన్యం కొనుగోలులో ఏటువంటి ఇబ్బందులు తలెత్తకుండా అప్రమత్తంగా పని చెయ్యాలని అన్నారు. స్థానిక ప్రజా ప్రతినిధులు సూచనలను, సలహాలను పాటించాలని, ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వచ్చే రైతులు పట్ల స్నేహపూర్వక వాతావరణంలో మెలిగి దాని కొనుగోలు ప్రక్రియను సజావుగా నిర్వహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కలెక్టర్ యల్.దేవకీదేవి, సివిల్ సప్లై జిల్లా మేనేజరు పి.శివరామమూర్తి, జిల్లా వ్యవసాయ శాఖ జెడిషేక్ హబీబ్ భాషా, జిల్లా డియస్ వో ఇ.బి.విలియమ్స్, డిసివో ఆరిమిల్లి శ్రీనివాసు,జిల్లాట్రాన్సుపోర్టు అధికారి యస్.బి.శేఖరు, వ్యవసాయశాఖ సహాయ సంచాలకులు, మండల వ్యవసాయశాఖ అధికారులు, కోపరేటివ్ అధికార్లు, డిప్యూటీ తహశీల్దార్లు, రైతుసేవా కేంద్రాలు ఇంచార్చిలు, టెక్నికల్ అసిస్టెంట్లు, డేటా ఎంట్రీ ఆపరేటర్లు, రైతుసేవా కేంద్రాలు, సచివాలయ ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి వ్యక్తి ఆరోగ్యంగా మెలగాలన్నదే కూటమి ప్రభుత్వ లక్ష్యం

**మొదటిపేజి తరువాయి**

కష్టాలతో పాటు సురక్షిత నీరు అందించేందుకు గత టిడిపి ప్రభుత్వంలో రూ.15కోట్లతో 18,25 వార్డుల్లో రక్షిత మంచినీటి సరఫరా ఓవర్ హెడ్ ట్యాంకు నిర్మాణాలు, సంపు, ఫిల్టర్ బ్యాడ్‌లో వంటి నిర్మాణాలు జరిగాయని దురదృష్టవశాత్తు ప్రభుత్వం మారడంతో గత వైసిపి ఐదేళ్ల పాలనలో ఒక్క రూపాయి కూడా ఖర్చు పెట్టలేదు అన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన ఏడాది కాలంలోనే కోటి 70లక్షలతో పలు అభివృద్ధి పనులు చేపట్టామని, వేసవిలో కరెంటు లేని సమయంలో తాగునీటి సరఫరాకు ఇబ్బంది లేకుండా40లక్షలతో 320 జనరేటర్‌ను కొనుగోలు చేశామన్నారు. ప్రజల ఆరోగ్యం పట్ల వైసీపీ ప్రభుత్వానికిఎటువంటి చిత్తశుద్ధి లేదన్నారు. భవిష్యతు లోనూపట్నంలోని అన్ని ప్రాంతాలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా సురక్షిత తాగునీరు అందేలా ప్రత్యేక దృష్టి పెట్టను న్నట్లు మంత్రి రామానాయుడు తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ విజయ్ సారథి, మున్సిపల్ ఇంజనీర్, కూటమి నాయకులు పాల్గొన్నారు.

## కులం పేరుతో దూషించిన వ్యక్తులను అరెస్ట్ చేయాలి



**చాట్రాయి,మేజర్‌న్యూస్ :** చాట్రాయి మండలం పోలవరం గ్రామంలో ఇద్దరి వ్యక్తులపై దాడిచేసి, కులం పేరుతో దూషించిన వ్యక్తులను అరెస్ట్ చేసి, చట్టపరమై చర్యలు తీసుకోవాలని కోరుతూ నూజివీడు డీఎస్పీ ప్రసాద్ కు ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి మెండెం సంతోష్ కుమార్ ఆధ్వర్యంలో వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలవరం గ్రామంలో దళిత సామాజిక వర్గానికి చెందిన తండ్రి,కొడుకులు కొంగర చార్లెస్, కొంగర సుధాకర్ పై అదే గ్రామానికి చెందిన మరొక సామాజిక వర్గానికి చెందిన కొందరు వ్యక్తులు దాడి చేసి గాయపరిచారు. పోలీస్ స్టేషన్ లో ఈ నెల 10వ తేదీన ఎఫ్ఐఆర్ నమోదు చేశారన్నారు. చట్టం ముందు అందరూ సమానులే అని రాజ్యాంగంలో చెప్పినట్లు పోలవరం ఘటనలో దాడికి పాల్పడిన వారిని తక్షణమే అరెస్ట్ చెయ్యాలని డిమాండ్ చేశారు.

# పోలవరం నిర్వాసితుల పునరావాసానికి 2,799 ఎకరాల గుర్తింపు



**ఏలూరు,మేజర్ న్యూస్ :** పోలవరం ప్రాజెక్ట్ నిర్వాసితుల పునరావాస కార్యక్రమాలకుగాను ఏలూరు జిల్లాలో 2,799. 60 ఎకరాల భూమిని గుర్తించామని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి రాష్ట్ర జలవనరుల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జి. సాయి ప్రసాద్ కు తెలిపారు. రాష్ట్ర సచివాలయం నుండి బుధవారం పోలవరం ప్రాజెక్ట్ నిర్వాసితుల పునరావాస కార్యక్రమాల ప్రగతిపై సంబంధిత జిల్లా కలెక్టర్లతో సాయి ప్రసాద్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా సాయి ప్రసాద్ మాట్లాడుతూ పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణానికి తమ భూములు అందించిన నిర్వాసితులకు పునరావాస ప్యాకేజి పరిహారంతో పాటు పనులు వేగవంతం చేయాలనీ, భూమికి భూమి, పునరావాస ప్యాకేజి, పునరావాస కాలనీల నిర్మాణ పనులు వేగవంతం చేయాలనీ సాయి ప్రసాద్ సంబంధిత జిల్లాల కలెక్టర్లను ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ పోలవరం ప్రాజెక్ట్ నిర్వాసితులకు పునరావాస ప్యాకేజి లో భాగంగా అవసరమైన భూమి కి భూమి, పునరావాస కాలనీల నిర్మాణానికి మొత్తం 7,812. 05 ఎకరాల భూమి అవసరం కాగా, ఏలూరు జిల్లాలో ఇంతవరకు 2799. 60 ఎకరాల భూమిని గుర్తించామని, వీటిలో 1734. 63 ఎకరాల భూమికి భూసేకరణ దశలో ఉందన్నారు. జిల్లాలో పునరావాస కాలనీల నిర్మాణ పనులు, కాలనీలలో మౌలిక సదుపాయాల పనులు వేగవంతం చేస్తున్నామని కలెక్టర్ వెట్రిసెల్వి స్పెషల్ సి ఎస్ సాయి ప్రసాద్ కు తెలియజేసారు. జిల్లా జాయింట్ కలెక్టర్ యం.జె.అభిషేక్ గౌడ, డిఆర్ఓ వి. విశ్వేశ్వరరావు, భూసేకరణ ప్రత్యేక కలెక్టర్, ప్రాజెక్ట్ అడ్మినిస్ట్రేటర్, ఆర్డీఓలు, ప్రభృతులు పాల్గొన్నారు.

## సచివాలయ ఉద్యోగులతో ప్రభుత్వ విప్ నాయకర్ సమీక్ష



**నరసాపురం రూరల్, మేజర్‌న్యూస్ :**నియోజకవర్గ శాసనసభ్యులు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్ బొమ్మిడి నాయకర్ బుధవారం ఎల్.బి.చర్ల గ్రామమును సందర్శించారు.ఈ సందర్భంగా ఆయన సచివాలయం సిబ్బందితో సమీక్ష నిర్వహించి, వివిధ శాఖల కార్యకలాపాలపై వివరాలు తెలుసుకున్నారు. ప్రజలకు ప్రభుత్వ పథకాల అమలు, సేవల పంపిణీ, ప్రజల సమస్యల పరిష్కారం వంటి అంశాలపై అధికారులు, సిబ్బందితో మాట్లాడారు.ఈ సందర్భంగా నాయకర్ మాట్లాడుతూ, సచివాలయాలు ప్రజలకు ప్రభుత్వం అందించే సేవల ముఖ్య కేంద్రమని, ప్రతి ఉద్యోగి ప్రజల సమస్యలను సమయానుసారం పరిష్కరించేలా కృషి చేయాలని సూచించారు. ప్రజలతో మరింత సమీపంగా ఉండి, పారదర్శకంగా సేవలు అందించాలని ఆయన ఉద్యోగులను కోరారు.అలాగే, గ్రామ ప్రజలు ప్రభుత్వ పథకాల ద్వారా పొందుతున్న ప్రయోజనాల గురించి, వాటి అమలు స్థితి గురించి కూడా వివరాలు అడిగి తెలుసుకున్నారు.ప్రజల నుంచి అభిప్రాయాలు సేకరించి, తక్షణమే పరిష్కార మార్గాలను సూచించారు.ఈ కార్యక్రమంలో స్థానిక అధికారులు, సచివాలయ సిబ్బంది గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## కార్తీక మాసంలో వన సమారాధన ఫలం ఎంతో పుణ్యం

### సోమేశ్వరాలయంలో కార్తీక అన్న సమారాధన ప్రారంభించిన ఎమ్మెల్యే అంజిబాబు



**భీమవరం, మేజర్ న్యూస్ :** కార్తీకమాసంలో వన సమారాధన ఫలం ఎంతో పుణ్యమని రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్, ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) అన్నారు. పంచారామ క్షేత్రమైన భీమవరం అన్నపూర్ణ పార్వతి సమేత సోమేశ్వర స్వామి దేవస్థానంలో బుధవారం ఏర్పాటు చేసిన కార్తీక అన్న సమారాధనను ఎమ్మెల్యే అంజిబాబు ప్రారంభించారు.
ముందుగా అన్న సమారాధన మహా నివేదనకు పూజలు చేసి ప్రారంభించారు. అన్నిదానాల కెల్లా అన్నదానం ఎంతో గొప్పదని, దూర ప్రాంతాల నుంచి భగవంతుని దర్శనం కోసం వేలాదిమంది భక్తులు తరలివస్తారని, భగవంతుని దర్శనమే మహా భాగ్యమన్నారు.
దేవస్థానంలో కార్తీక అన్న సమారాధన ఏర్పాటు చేయడం శుభ పరిణామమన్నారు. ఆ భగవంతుని ఆశీస్సులు ప్రజలందరికీ ఉండాలని అన్నారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ చింతలపాటి బంగార్రాజు, ఆలయ ఈవో డి రామకృష్ణంరాజు, పాలకవర్గ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# కరుగోరుమిల్లిలో వైసీపీ కోటిసంతకాల సేకరణ

### మాజీ మంత్రి శ్రీరంగనాథరాజు సారధ్యం

**ఆచంట,మేజర్‌న్యూస్ :**మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ ఆచంట మండలం కరుగోరుమెల్లి గ్రామంలో కోటి సంతకాల సేకరణ, అనంతరం రచ్చబండ కార్యక్రమం నిర్వహించారు, ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి చెరుకువాడ శ్రీరంగనాథరాజు మాట్లాడుతూ కరుగోరుమెల్లిలో అనూహ్యంగా ప్రజలు వైసీపీ మద్దతు పలుకుతున్నారని అన్నారు ప్రజా సంక్షేమమె లక్ష్యంగా వైయస్ జగన్ పనిచేస్తే, ఇప్పటి చంద్రబాబు ప్రజావ్యతిరేకంగా వ్యవహరించి ప్రజల ద్రోహిగా చరిత్రలో నిలిచారని విమర్శించారు,కరుగోరుమెల్లి లో అక్రమంగా ఇసుక రవాణా చేసి స్థానిక టిడిపి నాయకులు ధనర్జన చేశారాని ఆరోపించారు,రాబోయే రోజుల్లో గడప గడపకు ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరిస్తామని స్పష్టం చేశారు,వైసీపీ మండల కన్వీనర్ జక్కంశెట్టి చంటి,వైసీపీ నాయకులు సుంకర సీతారామ్ కోట వెంకటేశ్వర రావు పిల్లి రుద్ర ప్రసాద్ బోడపాటి బుల్లియ్య, జక్కంశెట్టి శ్రీరామ్ గ్రామ కమిటీ అధ్యక్షులు ముత్యాల అమ్మన్నాయుడు ముప్పాల వెంకటేశ్వర రావు కోటే శశి మధుఏనుములంక మాధవి యడ్ల రామకృష్ణ కొంబొత్తుల దుర్గ ప్రసాద్ దేవరపు సూర్య నారాయణ మొల్లేటి రామకృష్ణ ముత్యాల జగ్గారావు గుబ్బల రామకృష్ణ ఏనుగుపల్లి వరప్రసాద్ పిప్పరపల్లి సుబ్బారావు కొక్కిరి రాంబాబు అయాల సత్యనారాయణ ముత్యాల సర్వారాయుడు చినమిల్లి సత్య వరప్రసాద్ మామిడిశెట్టి సుబ్రహ్మణ్యం దొమ్మేటి రాంబాబు,ముత్యాల కోళ్లమ్మనాయుడుతవిటికి బాలు,పెచ్చెట్టి సత్యనారాయణ కాపవరపు ఇస్రారావు కోళ్ల సత్యనారాయణ సాలసత్తి శ్రీను, కొవ్వల సురేష్,పోలిశెట్టి వనమరాజు పెచ్చెట్టి బుజ్జి, తదితరులు పాల్గొన్నారు.



## ప్రభాస్ పుట్టినరోజు వేడుకలో మాజీ ఎమ్మెల్యే బండారు



**నర్సాపురం రూరల్, మేజర్ న్యూస్ :** యంగ్ రెబల్ స్టార్ ప్రభాస్ పుట్టినరోజు వేడుక బుధవారం నిర్వహించారు. మండలంలోని సీతారాంపురం లో గల స్వర్ణాంధ్ర ఇంజనీరింగ్ విద్యా సంస్థల సమీపంలో జరిగిన ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే బండారు మాధవ నాయుడు పాల్గొన్నారు. ప్రభాస్ అభిమానులు ద్విచక్ర వాహనాలపై భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం అభిమానులు ఏర్పాటు చేసిన కేక్ ను మాధవ నాయుడు కట్ చేశారు. పెద్ద ఎత్తున అభిమానులు హాజరయ్యారు.

## భాగ్యలక్ష్మి ఇండేన్ గ్యాస్ ఏజెన్సీచే విద్యార్థులకు ఉచిత వైద్య పరీక్షలు



**ఆగిరిపల్లి,మేజర్ న్యూస్ :** స్థానిక శ్రీ భాగ్యలక్ష్మి ఇండేన్ గ్యాస్ ఏజెన్సీ నేతృత్వంలో బుధవారం ఆగిరిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థినీ,విద్యార్థులకు కంటి, దంత వైద్య పరీక్షల శిబిరం నిర్వహించారు.ఈ సందర్భంగా భాగ్యలక్ష్మి ఇండేన్ గ్యాస్ ఏజెన్సీ భాగస్వామ్య నిర్వాహకులు పాలడుగు వెంకట శ్రీనివాసరావు మాట్లాడుతూ ఇండేన్ 60వ వార్షికోత్సవం,స్థానిక శ్రీ భాగ్యలక్ష్మి ఇండేన్ 21వ వార్షికోత్సవం పురస్కరించు కొని ప్రముఖ వైద్యులచే విద్యార్థినీ,విద్యార్థులకు ఉచితంగా కంటి, దంత వైద్య పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు. సుమారు 450 మంది విద్యార్థులకు పరీక్షలు నిర్వహించగా, 18 మంది విద్యార్థు లకు కళ్ళజోళ్ళు అవసరాన్ని గుర్తించామ న్నారు. ఒక విద్యార్థికి ఎడమ కన్ను పూర్తిగా దృష్టి మందగించటం జరిగిందని, ఏడుగు రు విద్యార్థులను హాస్పిటల్లో పరీక్ష చేయవలసిన అవసరం ఉందని గుర్తించడం జరిగిందని,త్వరలోనే కళ్ళజోళ్ళు విద్యార్థుల కు అందజేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో ఇండియన్ కార్పొరేషన్ డివిజనల్ ఎల్పీజీ హెడ్ టి. భాస్కర్ రావు, లైన్స్ డిస్ట్రిక్ట్ 316డి గవర్నర్ లైన్ వివిపిఎస్ ఆంజనేయులు, శ్రీ హరి ఓబుల్ రెడ్డి, సీనియర్ మేనేజర్ ఎల్పీజీ సేల్స్ సుమేధ, మండల విద్యాశాఖ అధికారులు శిలారపు హేబేలు, కొవ్వలి ఆనందకుమార్, హైస్కూ ల్ ప్రధానోపాధ్యాయిరాలు పి. పుష్పలత తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగులకు ఇంటి వద్దకే రేషన్ సరుకులు పంపిణీ చేయాలి



**ఏలూరు,మేజర్‌న్యూస్:** దివ్యాం గుల సంక్షేమ సంఘం జిల్లా కమిటీ సమావేశం మంగళవారం ఏలూరులో జరిగింది. ఈ సమావేశంలో రాష్ట్ర కన్వీనర్ కె వీరాజు,అధ్యక్షులు కుందేటి జయరాజు,కార్యదర్శి ఎల్ రాంబాబు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం దివ్యాంగులకు ఇళ్ల వద్దకే రేషన్ పంపిణీ అందించాలని చెప్పినప్పటికీ, చాలాచోట్ల రేషన్ దుకాణాదారులు సక్రమంగా దివ్యాంగులకు ఇంటి వద్దకు రేషన్ అందించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. దూరంగా ఉన్న రేషన్ డిపోలకు వెళ్లి రేషన్ సరుకులు తెచ్చుకోవడానికి దివ్యాంగులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ప్రభుత్వం చెప్పినట్లు అన్ని రేషన్ దుకాణాలలో గల దివ్యాంగులకు ఇంటి వద్దకే రేషన్ పంపిణీ చేసే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు. గత ప్రభుత్వ హయాంలో ఇంటి వద్దకే రేషన్ సరుకులు పంపిణీ అందించే వారిని గుర్తు చేశారు.ఈ సమావేశంలో ఏలూరు జిల్లా గౌరవ అధ్యక్షులు బండి వెంకటేశ్వరరావు,జిల్లా కార్యదర్శి లక్క పాము రాంబాబు, ఉపాధ్యక్షులు సిహెచ్ వాసు, కోశాధికారి భూలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# రసాయన కలుషిత జలాలను నియంత్రంచండి



### పొల్యూషన్ కంట్రోల్ బోర్డు అధికారులకు ఆదేశం
### పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు

**జీలుగుమిల్లి, మేజర్ న్యూస్:**రసాయన కలుషిత వ్యర్థ జలాలతో రైతులకు పంటలు పండకపోవడమే కాకుండా భూమి నిస్సారంగా మారుతుంది. మత్స్య సంపద నాశనం అవుతుంది ఏ విధంగా చూసినా ఆ జలాలతో స్థానికులు నష్టపోతున్నారని రసాయన కలుషిత జలాలను నిరోధించాలని పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ అధికారులను పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు ఆదేశించారు. జీలుగుమిల్లి నుంచి పి. అంకంపాలెం వెళ్లే రహదారిలో ఉన్న కలుషిత జలాలు ప్రవహించే వాగును బుధవారం ఎమ్మెల్యే బాలరాజు పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా బాలరాజు మాట్లాడుతూ ఆంధ్ర తెలంగాణ సరిహద్దులో అశ్వరావుపేటలో ఉన్న శ్రీ లక్ష్మీ తులసి పేపర్ మిల్లు నుండి వెలువడుతున్న వ్యర్థ జలాల జీలుగుమిల్లి మండలంలో కలుషిత జలాలు ప్రవహించడంతో పశు పక్షజాతులు చేపలు మృత్యువాత పడటంతో పాటు పంటలు దెబ్బతిని రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు అని అన్నారు. కలుషిత జలాలు వలన నష్టపోయిన పలువురు రైతులు ఇచ్చిన ఫిర్యాదుల మేరకురెండు రాష్ట్రాల అధికారులకు సంబంధిత కాలుష్య నియంత్రణ అధికారులకు వ్యర్థ జలాలతో జరుగుతున్న నష్టాన్ని తెలియజేసినట్లు పేర్కొన్నారు. రైతుల సమస్యలపై ఎలాంటి రాజీ ఉండదనీ ప్రజల ఆరోగ్యం, పంటల రక్షణ కోసం అవసరమైన చర్యలు తక్షణమే చేపట్టాలని కాలుష్య నియంత్రణ శాఖ అధికారులకు ఆదేశించారు. శ్రీ లక్ష్మీ తులసి పేపర్ మిల్లు నుండి వ్యర్థాలు శుద్ధి చేయకుండా బయటకు వదలకుండా చర్యలు తీసుకోవాలనీ పొల్యూషన్ అధికారులకు సూచించారు.ప్రజల ప్రయోజనమే తమ ప్రాధాన్యత అన్నారు. ఎన్నో ఏళ్లుగా ఈ ప్రాంతంలో ఉన్న రైతులు పడుతున్న ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని తక్షణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. వీరితోపాటు పొల్యూషన్ కంట్రోల్ బోర్డు అధికారులు రైతులు ఉన్నారు.

# కె9 కాపు సంక్షేమ సంఘంచే రూ.25 వేలు ఆర్థిక సహాయం



### ్సిఎంఆర్,పీఎంఎఫ్ నుంచి రూ.2.50 లక్షల మంజూరుకు కృషి

**జంగారెడ్డిగూడెం,మేజర్‌న్యూస్:** కష్టం వస్తే కాపు కాద్దాం అనే నినాదంతో ఏర్పాటైన కాపు సంక్షేమ సంఘం కె 9 నాయకులు దాన్ని కార్యరూపంలోకి తేవడం అభినందనీయం అని పలువురు హార్షం వ్యక్తం చేస్తున్నారు. స్థానిక రామ చంద్రపురంలో నివసిస్తున్న కోనే సురేష్,వరలక్ష్మి దంపతుల కుమారుడు ఆదిత్య అరుదైన బ్రెయిన్ ట్యూమర్ వ్యాధితో బాధ పడుతుండటంతో అతనికి ఆపరేషన్ నిమిత్తం ముఖ్య మంత్రి రిలీఫ్ ఫండ్ రూ 2.50లక్షలు మంజూరు చేయించి నట్టు కె9 గౌరవాధ్యక్షుడు దాకారపు కృష్ణ తెలిపారు. ఆదిత్య పదో తరగతి చదువుతున్నాడని తండ్రి ఎలక్ట్రిషియన్ అని చికిత్సకు సుమారు రూ.8లక్షలు ఖర్చు అవుతుందని తెలిపారు. నిరు పేద కుటుంబమైన వారి గురించి కె9 దృష్టికి రాగా సి ఎం సహాయ నిధి నుంచి కొంత ఆర్థిక సాయం అందించినట్టు తెలిపారు.విఅంతే గాక కె9 కమిటీ సభ్యులు రూ.15వేలు,బొర్రంపాలెం ఎంపిటిసి మెంబర్ తోట గంగాధర్ రూ.10వేలు నగదు ఇచ్చారని పేర్కొన్నారు. ఈ మేరకు బుధవారం కె9 బృందం అధ్యక్షుడు తొమ్మిదేళ్ల శ్రీనివాస్,కార్యదర్శి శీలం కృష్ణం రాజు ఆధ్వర్యంలో ఆదిత్య ఇంటికి వెళ్ళి సిఎంఆర్ఎఫ్ మంజూరు లేఖ అందించినట్టు వివరించారు. కార్యక్రమంలో కె 9 ట్రెజరర్ పి.మోహన్,రాఘవ రాజు ఆదివిష్ణు,ఆకుల ఏసుబాబు, ముత్యాల దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్‌లో ఉన్న జాయింట్ ఎల్పీఎంలు పరిష్కరించాలి

**భీమవరం,మేజర్ న్యూస్** :పెండింగ్‌లో ఉన్న జాయింట్ ఎల్‌పిఎంలను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు



బుధవారం జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి క్యాంప్ కార్యాలయం నుండి రీ సర్వే, హౌసింగ్ ఫర్ ఆల్, పి జి ఆర్ ఎస్ పిటీషన్లు పరిష్కారాలు, తదితర అంశాలపై సంబంధిత అధికారులతో గూగుల్ మీట్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా రాహుల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ జాయింట్ ఎల్పీఎంలు ఇంకా జిల్లాలో 3,800 పెండింగ్ ఉండటంపై తహసిల్దార్ లపై ఆగ్రహం వ్యక్తం చేశారు. పెండింగ్ లో ఉన్న జాయింట్ ఎల్పీఎంలకు శనివారం లోపుగా దరఖాస్తులు చేయించాలని అన్నారు. ప్రస్తుతం సబ్ డివిజన్లు అవసరం లేదని భూ యజమానులతో వ్రాయించి దరఖాస్తులు తీసుకోవాలన్నారు. ప్రభుత్వం సబ్ డివిజన్ ఫీజు రూ.500 మాఫీ చేసినందున రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. 2వ ఫేజ్ రీ సర్వే గ్రామాలు ఈ నెలాఖరు నాటికి పూర్తి చేయాలని ఆదేశించారు. 3వ ఫేజ్ రీ సర్వే చేస్తున్న గ్రామాలు టైం లైన్స్ ప్రకారం నిర్దిష్ట కాలపరిమితిలో పూర్తిచేయాలని అన్నారు. స్వమిత్వ కూడా మండల సర్వేయర్లుతో తనిఖీ చేయించి, అవసరమైన చోట గ్రామ సర్వేయర్లను నియమించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రభుత్వం ఆదేశాలు ప్రకారం అర్హులైన లబ్ధిదారులందరికీ ఇండ్ల స్థలాలను మంజూరు చేయాలన్నారు. 2019-24 వరకు లేఅవుట్ చేసి వాటిలో మిగిలి ఉన్న ప్లాట్లు అనువుగా ఉన్నాయా లేవా పరిశీలించి యాప్ లో అప్లోడ్ చేయాలని అన్నారు. ప్రస్తుతం అర్హులైన వారికి ప్లాట్స్ కు సంబంధించి ఇంకా భూమి ఎంత కావాలి, భూమికి ఎంత ఎస్టిమేట్ అవుతుంది సంబంధించిన వివరాలను త్వరితగతిన పంపించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. పెండింగ్ లో ఉన్నపిజిఆర్ఎస్ పిటిషన్లు అన్ని సంబంధిత అధికారులు ఫిర్యాదుదారులతో స్వయంగా మాట్లాడి తగు పరిష్కారమునకు చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లాలో కురుస్తున్న భారీ వర్షాలు కారణంగా ప్రజలు, రైతులు, అప్రమత్తంగా ఉండాలని అన్నారు. అధికారులు హెడ్ క్వార్టర్స్ ను వదిలి వెళ్ళకూడదని స్థానికంగా ఉండి ఎప్పటికప్పుడు సమాచారమును తెలుసుకోవాలని ఆదేశించారు.

పాతబడిన భవనాలు ఉన్నవారిని సురక్షిత మైన ప్రాంతాల్లో ఉండేలా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎటువంటి ప్రాణ, ఆస్తి నష్టములు జరగకుండా చూడాలన్నారు. వరి పొలాలు ముంపునకు గురైతే కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ కి సమాచారంను అందించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ రాహుల్ కుమార్ రెడ్డి సంబంధిత అధికారులకు సూచించారు. గూగుల్ మీట్ లో జిల్లాలోని ఆర్డీవోలు కె.ప్రవీణ్ కుమార్ రెడ్డి, దాసిరాజు, ఏడి సర్వే కె.జాషువా, జిల్లా పంచాయతీ అధికారి ఎం.రామ్ నాథ్ రెడ్డి, తహసిల్దారులు, డివిజన్, మండల సర్వే అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదకరంగా కొప్పర్రు రోడ్డు మలుపు



**నర్సాపురం రూరల్, మేజర్ న్యూస్** : మండలంలోనికొప్పర్రు, హై స్కూల్ దగ్గర చెరువు సమీపంలో ఉన్న మలుపు ప్రమాదకరంగా మారింది. గతంలో నిర్మించిన కల్వర్టు కు రై లింగ్ లేకపోవడం వల్ల వాహనదారులు అనేక సందర్భాల్లో చెరువులో పడిపోతున్నారు. నర్సాపురం నుండి భీమవరం నిత్యం వందలాది వాహనాలు ఈ రోడ్డుపైనే వెళుతూ ఉంటాయి. తుందుర్రు లో కల ఆక్వా ఫ్యాక్టరీ నుండి భారీ కంటేనర్లు ఈ మలుపు దగ్గర తీవ్ర ఇబ్బందులు పడుతున్నాయి. ఈ ప్రాంతంలో ఉన్న ఆక్రమణలు తొలగించటంతో పాటు, కల్వర్టును పునర్ నిర్మించి రై లింగ్ ఏర్పాటు చేయాలని స్థానికులు కోరుతున్నారు. అధిక వర్షాలు వచ్చినప్పుడు చెరువు నుండి నీరు బయటకు వెళ్లే మార్గం లేక రోడ్డుపైన ప్రవహించటంతో ఇటుగా వస్తున్న వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. సంబంధిత అధికారులు స్పందించి ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని ప్రయాణికులు కోరుతున్నారు.

## గిరిజన హక్కుల కోసం పోరాడిన యోధుడు కొమరం భీమ్



**జీలుగుమిల్లి, మేజర్ న్యూస్:**నిజాం పాలకుల నిరంకుశత్వం నుంచి ఆదివాసి ప్రజల హక్కుల కోసం, తెలంగాణ ప్రజల విముక్తి కోసం పోరాడి, ఉద్యమించిన ఆదివాసి విప్లవ వీరుడు కొమరం భీమ్ యొక్క పోరాట పటిమ, దేశభక్తి ని నేటి యువత విద్యార్థులు స్ఫూర్తిగా తీసుకోవాలని వాల్మీకి విజ్ఞాన కేంద్రం పాఠశాల పరిపాలన అధికారి తనికెళ్ల సత్య రవికుమార్ పిలుపునిచ్చారు. బుధవారం వంక వారి గూడెం వాల్మీకి విజ్ఞాన కేంద్రం నందు ఆదివాసి విప్లవ వీరుడు కొమరం భీమ్ 124వ జయంతి పాఠశాల ప్రధానాచార్యులు ఎంవీఎస్ సుబ్రహ్మణ్యం అధ్యక్షతన జరుగగా, పాఠశాల ఉపాధ్యాయులు యు. శివశంకర్ కొమరం భీమ్ చిత్రపటానికి వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో గిరిజన విద్యార్థి తెలిపేటి వెంకటేష్ రెడ్డి కొమరం భీమ్ చిత్రపటాన్ని బ్లాక్ బోర్డు పార్టీ వేసి అలరించాడు. ఈ కార్యక్రమంలో యు శివ శంకర్, కే వెంకటేశ్వరరావు, పి మహేష్, వి కామేశ్వరి, పి అమల, లక్ష్మి వేదుల జనార్దన్ రావు విద్యార్థులు పాల్గొన్నారు.

## మొగల్తూరు వెలుగు ఏపీఎం ప్రభుదాసు మృతి



**మొగల్తూరు, మేజర్ న్యూస్:** మొగల్తూరు మండల వెలుగు ఏపీఎం గోడి ప్రభుదాసు(57) మంగళవారం రాత్రి భీమవరం ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందారు. ఆయన స్వగ్రామం నర్సాపురం మండలం రుస్తుం బాధ. ప్రభుదాసుకు కుమారుడు, కుమార్తె కలరు. జిల్లాలోని అనేక ప్రాంతాల్లో పనిచేసిన ప్రభుదాసు ఏడాదిన్నరగా మొగల్తూరు మండలంలో పనిచేస్తున్నారు. అంకితభావంతో అందరి అభిమానంతో పని చేసే ప్రభుదాసు మృతి పట్ల పలువురు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆయన స్వగ్రామం రుస్తుం బాధలో విషాదఛాయలు అలుముకున్నాయి. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన భీమవరంలోని ఒక ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందారు. పలువురు ఉద్యోగులు, ప్రముఖులు ప్రభుదాసు మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు.

# దాతల సహకారంతో ఉచిత అన్నదాన కార్యక్రమం



భక్తులు,యాత్రికులకు స్వయంగా వడ్డించిన మంత్రి రామానాయుడు

**పాలకొల్లు, మేజర్‌న్యూస్:** పంచారామ క్షేత్రమైన పాలకొల్లు లోని క్షీరా రామలింగేశ్వర స్వామి ఆలయంలో కార్తీక మాసం సందర్భంగా నెల రోజులపాటు దాతలసహకారంతో నిర్వహించే ఉచితఅన్నదాన కార్యక్రమాన్ని రాష్ట్ర జలవనరులశాఖ మంత్రిడాక్టర్ నిమ్మల రామానాయుడు ప్రారంభించారు.ఆయనస్వయంగా ఆలయానికి వచ్చినభక్తులు యాత్రికులకువడ్డించారు.ముందుగా అమ్మవారికి పూజా కార్యక్రమం జరిపారు. ఆలయ పాలకవర్గం ఆధ్వర్యంలో రేపాకవారి సత్రంలో జరిగే ఈకార్యక్రమంలో కూటమి నాయకులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి రామానాయుడు మాట్లాడుతూ భారతదేశంలోనే పంచారామ క్షేత్రాల్లో ఒకటైన పాలకొల్లులోని క్షీరా రామలింగేశ్వర స్వామి ఆలయానికి కార్తీకమాసం రోజుల్లో స్వామివారిని దర్శించుకునేందుకు లక్షలాదిమంది భక్తులు, జిల్లా రాష్ట్రాల నుంచి యాత్రికులు వస్తారని తెలిపారు. వీరికి ఎటువంటి అసౌకర్యం లేకుండా ఆలయంలో అన్ని ఏర్పాట్లు చేయడంతో పాటు నెలరోజుల పాటు దాతల సహకారంతో రుచికరమైన వేడిగా ఉండేవంటలతోఅన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు.ఈకార్యక్రమానికి సహకరిస్తున్న దాతలకు ప్రభుత్వం తరఫున అభినందించారు.ఈ కార్యక్రమంలో ఆలయ పాలకవర్గ చైర్మన్ మీసాల రాము, ఈవో ముచ్చర్ల శ్రీనివాసరావు, ట్రస్టీలు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

# రానున్న 2047 నాటికి అన్ని రంగాల్లో టెక్నాలజీ ప్రముఖ పాత్ర





**భీమవరం,మేజర్ న్యూస్** : కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల విజన్‌తో రానున్న 2047 నాటికి విద్యా, వైద్యం, వ్యవసాయం అన్ని రంగాల్లో టెక్నాలజీ ప్రముఖ పాత్ర వహిస్తుందని పశ్చిమగోదావరి జిల్లా జాయింట్ కలెక్టర్ టి రాహుల్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. భీమవరం ఎస్ఆర్‌కెఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో వెస్ట్ గోదావరి డిస్ట్రిక్ట్ యూత్ ఫెస్టివల్ 2025 డిపార్ట్మెంట్ ఆఫ్ యూత్ సర్వీసెస్ ఇన్ అసోసియేషన్ విత్ ఎస్ ఆర్ కె.ఆర్ ఇంజనీరింగ్ కళాశాల సంయుక్త ఆధ్వర్యంలో బుధవారం ఎస్ఆర్‌కెఆర్ ఇంజనీరింగ్ కళాశాల ప్రాంగణంలో జరిగింది. ఈ సందర్భంగా జిల్లా స్థాయిలో యూత్ సర్వీసెస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సైన్స్ మేళా ఎగ్జిబిషన్ను జాయింట్ కలెక్టర్ ప్రారంభించారు. అనంతరం ఎగ్జిబిషన్లోని ఏర్పాటు చేసిన ఇన్నోవేటివ్ స్టాళ్లను ఆయన పరిశీలించారు. ప్రధానంగా విద్యార్థులు రాబోయే తరానికి ఉపయోగపడే ఇన్నోవేటివ్ ప్రాజెక్టులు ప్రదర్శించారు. ప్రధానంగా ప్రమాద సమయాల్లో ఉపయోగపడే విధంగాను, వ్యవసాయ రంగానికి ఉపయోగపడే విధంగాను, అడవుల రక్షణకు ఉపయోగపడే విధంగాను పలు రకాల డ్రోన్లను వివిధ ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థిని విద్యార్థులు ప్రదర్శించారు. ఈసందర్భంగా జరిగిన ప్రారంభ కార్యక్రమానికి సెట్ వెల్ సీఈవో కేఎస్ ప్రభాకర్రావు అధ్యక్షత వహించారు.

ఈ సందర్భంగా ఎస్ ఆర్ కె ఆర్ ఇంజనీరింగ్ కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ ఎస్ ఆర్ కె నిశాంత్ వర్మ మాట్లాడుతూ టెక్నాలజీ ఇన్నోవేషన్ విద్యార్థి భవిష్యత్తుని తీర్చిదిద్దటమే కాకుండా భావితరాల్లో సామాజిక అవసరాలు తీర్చే విధంగా ఇన్నోవేషన్స్ ఉన్నాయని ప్రశంసించారు. కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఎం జగపతి రాజు, ప్రిన్సిపల్ డాక్టర్ కె.వి మురళి కృష్ణంరాజు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఇన్నోవేషన్స్కు ఎక్కువ ప్రాధాన్యతిస్తున్నారని విద్యార్థుల ఆ దిశగా ఎన్నో ప్రయోగాలు చేసి సొసైటీకి అందిస్తున్నారని ప్రశంసించారు. కార్యక్రమం కోఆర్డినేటర్ డాక్టర్ ఎన్ గోపాలకృష్ణమూర్తి, కళాశాల చీఫ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ సిహెచ్ దిలీప్ చక్రవర్తి మాట్లాడుతూ ఎస్ ఆర్ కే ఆర్ లో ఇన్నోవేషన్ కు అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా సెట్ వెల్ సీఈవో కేఎస్ ప్రభాకర్ మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా ఇంజనీరింగ్ కళాశాలు, పాలిటెక్ని కళాశాలు, పలు హై స్కూల్స్, ఐటిఐ కళాశాల నుండి 135 ప్రాజెక్టులు సైన్స్ మేళా ఎగ్జిబిషన్ కు వచ్చినట్లు ఆయన పేర్కొన్నారు. ఇక్కడ నిర్వహించిన సైన్స్ మేళాలో మొదటి, రెండవ స్థానం పొందిన విజేతలకు అమరావతిలో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొని అవకాశం కల్పించినట్లు సెట్ వెల్ సీఈఓ కే ఎస్ ప్రభాకర్ రావు ప్రకటించారు.

# నరసాపురం కాలవ గట్టు రోడ్డు త్వరలోనే అభివృద్ధి



–ఎమ్మెల్యే పితాని

**పెనుమంట్ర, మేజర్‌న్యూస్** : సత్యవరం గ్రామం నుండి పెనుగొండ వెళ్లే కాలువ గట్టు రోడ్డును పూర్తిస్థాయిలో శాశ్వతంగా అభివృద్ధి చేస్తామని మాజీ మంత్రి,ఆచంట ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ ప్రకటించారు. బుధవారం పెనుమంట్ర మండలంలోని సత్యవరంలో "పల్లె పల్లెకు పితాని" కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. గ్రామ ప్రజలతో, అధికారులతో కలిసి స్థానిక సమస్యలను అడిగి తెలుసుకున్నారు.కూటమి ప్రభుత్వం కుల, మత, ప్రాంత, పార్టీ భేదాలు లేకుండా అర్హులందరికీ సంక్షేమ పథకాలను అందించడమే లక్ష్యంగా పని చేస్తున్నదని పితాని తెలిపారు. రాష్ట్ర ఆర్థిక లోటు ఉన్నప్పటికీ ఉచిత బస్సు ప్రయాణం, ఉచిత గ్యాస్, అన్నదాత సుఖీభవం, ఆటో సోదరులకు సంవత్సరానికి రూ.15 వేలు, పింఛన్ రెట్టింపు వంటి హామీలను అమలు చేస్తోందని చెప్పారు.యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు డీఎస్సీ ద్వారా 16వేలఉద్యోగాలు భర్తీలు జరుపుతున్నా మని, విద్యా అభివృద్ధికి పూర్తి కట్టుబాటుతో కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతోందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. గ్రామంలోని త్రాగునీటి సమస్య త్వరితగతిన పరిష్కరించేందుకు, అలాగే కొత్త పైపులైన్లు వెయ్యడానికి ప్రణాళికలు సిద్ధం చేయాలని సంబంధిత శాఖలకు ఆదేశాలు జారీ చేశారు, ఇప్పటికే నియోజ కవర్గంలో 75కు పైగా ట్రాన్స్ఫార్మర్లు ఏర్పాటు చేశామని తెలిపారు. సత్యవరం గ్రామంలో కూడాలో వోల్టే సమస్యను, అవసరమైన చోట విద్యుత్ స్తంభాలను కూడా పూర్తిస్థాయిలో సమస్యను పరిష్కరిస్తామని ఆయన అన్నారు.అలాగే స్మశాన వాటికను, అక్కడికి వెళ్లి రహదారిని కూడా అభివృద్ధి చేస్తామని . డ్రైనేజీ, సీసీ రోడ్లను దశలవారీగా అభివృద్ధి చేస్తామని ఆయన అన్నారు.ప్రతి గ్రామంలోనూ చెత్త సేకరణకు అవసరమైన గ్రీన్ వెహికల్స్ లేకపోతే తక్షణమే ఏర్పాటు చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.ప్రతి ఒక్కరూ చెత్తను చెత్త రిక్షాలో మాత్రమే వేయాలని ప్రతి గ్రామాన్ని క్లీన్ అండ్ గ్రీన్ గా ఉంచుకోవలసిన బాధ్యత ప్రతి ఒక్కరికి ఉందని ఆయన అన్నారు.గ్రామంలో వీధి దీపాల సమస్య ఎక్కువగా ఉందని ప్రజల నుండి ఫిర్యాదు వస్తుంది దానికి కారణమైన సమస్యను పూర్తిస్థాయిలో పరిష్కరించాలని కార్యదర్శికి ఉత్తర్వులు జారీ చేశారు.సత్యవరం గ్రామంలోని ప్రధాన రహదారిని ( ఆర్అండ్‌బి) తక్షణమే మరమ్మతులు చెయ్యాలనిచెయ్యాలని ఆ శాఖ వారిని పితాని ఆదేశించారు.

## ధరణి స్కానింగ్ సెంటర్ ప్రారంభం





**పాలకొల్లు,మేజర్‌న్యూస్:** స్థానిక మహాత్మా గాంధీ మెయిన్ రోడ్డు నందు కానూరు కాంప్లెక్స్ ఆవరణలో నూతనంగా ధరణి స్కానింగ్ సెంటర్‌ను మంత్రి నిమ్మల రామానాయుడు ప్రారంభించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాలకొల్లులో మధునాతన పరికరాలతో ప్రజలకుఈస్కానింగ్ సెంటర్లు ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు, మరో బ్లాక్ ను మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సిహెచ్ సత్యనారాయణ మూర్తి చేతుల మీదుగా ప్రారంభించారు, ఉంగుటూరు శాసనసభ్యులు బొప్పాల వాసు బాబు ఒక బ్లాకును ప్రారంభించారు, రేడియాలజిస్ట్ డాక్టర్ పుప్పాల శిరీష నాయుడు, డాక్టర్ కానూరు హరీష్ లను పలువురు అభినందించారు, ఈ కార్యక్రమంలో కానూరి రాము, కానూరి లక్ష్మణరావు, కానూరు రాంప్రసాద్, సాఫ్రాఫ్ కామర్స్ అధ్యక్షులు కార్మూరు నరసింహారావు, కొమ్ముల మురళీకృష్ణ పాల్గొన్నారు,

## పోలీసు అమర వీరుల సంస్మరణ వారోత్సవాలలో భాగంగా స్కూల్ విద్యార్థులకు అవగాహన



**నూజివీడు, మేజర్ న్యూస్:** జిల్లా ఎస్పీ కె.ప్రతాప్ శివ కిషోర్ నూజివీడు డీఎస్పీ కె.వి.వి. ఎన్.వి. ప్రసాద్ ఆదేశాలపై పోలీస్ అమర వీరుల సంస్మరణ వారోత్సవాలను పురస్కరించుకుని నూజివీడు టౌన్‌లోని పాఠశాలల్లో ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. టౌన్ ఇన్‌స్పెక్టర్ సత్య శ్రీనివాస్,ఎస్ఐ నాగేశ్వర రావు, ఇతర పోలీస్ సిబ్బందితో కలిసి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ పాఠశాల విద్యార్థినీ విద్యార్థులకు పోలీస్ అధికారులు, పోలీస్ వ్యవస్థ ప్రాముఖ్యత,అమర వీరుల త్యాగాలను వివరించారు. ప్రాణ త్యాగం విలువ పోలీసులు తమ ప్రాణాలను పణంగా పెట్టి విధులు నిర్వహించడం వలనే ప్రజలు శాంతి భద్రతలతో ప్రశాంతంగా జీవించగలుగు తున్నారు. అమర వీరుల త్యాగం,విలువను విద్యార్థులు గుర్తించాలని తెలిపారు.విద్యార్థులు పోలీసు అమర వీరుల సేవలను స్మరించుకోవడంతో పాటు,వారికి గౌరవం ఇవ్వడం ద్వారా విద్యార్థుల లో దేశభక్తి,నిబద్ధత పట్ల అవగాహన పెరుగుతుందని అన్నారు.

## కొప్పర్తి యామిని,భరద్వాజ్‌ల కూచిపూడి కీర్తి

### గోవాలో అద్భుత నృత్యప్రదర్శన





**పెనుగొండ, మేజర్ న్యూస్:** పెనుగొండ భాష్యం పాఠశాలకు చెందిన నాలుగో తరగతి విద్యార్థులు కొప్పర్తి యామిని, కొప్పర్తి భరద్వాజ్ లు రిథమ్ డాన్స్ అకాడమీ లిటరరీ కల్చరల్ అండ్ సోషల్ ఆర్గనైజేషన్ నెంబర్ ఆఫ్ ఇంటర్నేషనల్ డాన్స్ కౌన్సిల్ సిఐఎ పారిస్-ఫ్రాన్స్ వారు గోవాలో నిర్వహించిన "నేషనల్ డాన్స్ ఛాంపియన్షిప్ సీజన్ 10" కూచిపూడి విభాగంలో తమ ప్రతిభను ప్రదర్శించారని ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎన్.వి. అప్పారావు తెలియజేశారు.

ఈ పోటీలలో సంప్రదాయ, ఆధునిక,జానపద నృత్యాలలో అనేక మంది విద్యార్థులు పాల్గొన్నారని వారందరి చలాకీతనం, శ్రావ్యత, నృత్య కౌశల్యం అందర్నీ ఆకట్టుకున్నాయని ఈ పోటీల లో తమ పాఠశాలకు చెందిన ఆలమూరు శివాలయ అర్చకులు అయిన కొప్పర్తి రాఘవ సంతానమైన కొప్పర్తి యామిని, భరద్వాజ్ లు కూచిపూడి విభాగంలో ఉత్తమమైన నాట్య కౌశల్యంతో అందరినీ కట్టుకున్నారని వివరించారు. విజేతలకు రిథమ్ డాన్స్ అకాడమీ వారి చేతులమీదుగా ప్రశంసా పత్రమును,మెమెంటోను, మెడల్స్ ను పొందారని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాష్యం జోనల్ ఇన్చార్జ్ ఏ శ్రీమన్నారాయణ రెడ్డి ,చాంప్స్ ఇంచార్జ్ శ్రీమతి రాణి రోజాజీ , ఉపాధ్యాయ ఉపాధ్యాయేతర సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రభుత్వాల విధానాలు వల్లనే రైతుల ఆత్మహత్యలు



ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు వి.కృష్ణయ్య విమర్శ

**ఏలూరు,మేజర్‌న్యూస్:** కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల విధానాల వల్లనే రాష్ట్రంలో రైతాంగ ఆత్మహత్యలు పెరుగుతున్నాయని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు వి.కృష్ణయ్య తీవ్రంగా విమర్శించారు. బుధవారం ఏలూరు అన్నే భవనంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా సమావేశాన్ని జిల్లా అధ్యక్షులు కట్టా భాస్కరరావు అధ్యక్షతన వహించారు.జిల్లాలోని రైతాంగ సమస్యలు చర్చించి పలు తీర్మానాలు ఆమోదించారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన వి.కృష్ణయ్య మాట్లాడుతూ రైతులు పండించిన ఏ పంటకు కనీస మద్దతు ధర కూడా రావడం లేదన్నారు. ఉల్లి,శనగలు, మిర్చి, పొగాకు, టమోటా వంటి పంటలకు కనీస ధరలు రాక రైతులు తీవ్రంగా నష్టపోయారని చెప్పారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వం రైతుల సమస్యలను గాలికి వదిలేసిందని విమర్శించారు.రైతుల పంటలకు కనీస మద్దతు ధరలు కల్పించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో 90 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం ఉత్పత్తి జరుగుతుంటే కేవలం 50 లక్షలు మెట్రిక్ టన్నులు మాత్రమే కొనుగోలు చేయాలని నిర్ణయించడం అన్యాయమన్నారు. మిగిలిన 40 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని ఎవరికి అమ్ముకోవాలని ప్రశ్నించారు.జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాస్ మాట్లాడుతూ ఈనెల 30,31 తేదీల్లో జంగారెడ్డిగూడెంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా మహాసభలు నిర్వహిస్తున్నామని, ఈ మహాసభలను విజయవంతం చేయాలని కోరారు.ఈ సమావేశంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు ఆర్.లింగరాజు మాట్లాడుతూ రైతు ఉద్యమాలకు సంఘీభావం ప్రకటించారు. ఈ సమావేశంలో రైతు సంఘం జిల్లా నాయకులు సిరిబత్తుల సీతా రామయ్య,బొడ్డు రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్మికుల సమస్యల పరిష్కారం చేయాలని కోరుతూ ఎఐటియుసి ధర్నా




**ఏలూరు, మేజర్‌న్యూస్:** మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కారం చేయాలనీ కోరుతూ ఆధ్వర్యంలో స్థానిక మున్సిపల్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు రెడ్డి శ్రీనివాస్ డాంగే,ఏఐటీయూసీ జిల్లా నాయకులు పి.కిషోర్,ది జోనల్ మున్సిపల్ ఎంప్లాయిస్ యూనియన్ కార్యదర్శి ఏ అప్పలరాజు మాట్లాడుతూ 2023 సంవత్సరంలో సమ్మె సందర్భంగా మున్సిపల్ ఉద్యోగుల కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం మున్సిపల్ కార్మికులకు ఇంజనీరింగ్ ఉద్యోగులకు కనీస వేతనం 26వేల రూపాయల చెల్లించాలన్నారు. 11 పిఆర్సి బకాయిలను వెంటనే చెల్లించాలని, 12 పిఆర్ సిని ప్రకటించాలని డిమాండ్ చేశారు. మధ్యంతర భృతి (ఐఆర్) ను 30 శాతం చెల్లించాలని కోరారు. కార్మికుల ఉద్యోగుల పిల్లలకు కారుణ్య నియామకాలను అమలు చేయాలని అన్నారు.కూటమి ప్రభుత్వం మున్సిపాలిటీల నందు పనులను ప్రైవేటుగా అప్పగించడాన్ని నిలుపుదల చేయాలని డిమాండ్ చేశారు. మున్సిపల్ ఉద్యోగుల,కార్మికుల ఆందోళనకు సిపిఐ ఏలూరు ఏరియా కార్యదర్శి ఉప్పులూరి హేమ శంకర్ మద్దతు తెలిపారు.ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు అడ్డకర్ల లక్ష్మి ఇందిర,కురెళ్ళ వరప్రసాద్,మున్సిపల్ యూనియన్ నాయకులు ఎస్ఎంయు సుబ్బా రావు,బి.నారాయణరావు ఎస్ కే ఆలీ కే శ్రీనివాసరావు సిహెచ్ అప్పారావు బి.నాగేశ్వరరావు,పి వంశి,డి.నాగబాబు,ఇంటి అశోక్ ప్రసాద్,బంగారు అక్కమ్మ, ధనియాల రమణమ్మ,తదితరులు పాల్గొన్నారు.

## పిహెచ్‌సిల ఆకస్మిక తనిఖీ

విధులలో అలసత్వం వహిస్తే చర్యలు తప్పవు

– డిఎం అండ్ హెచ్ఓ జి.గీతా బాయి



**పాలకొల్లు,మేజర్‌న్యూస్:** లంకలకోడేరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా వైద్య ఆరోగ్యశాఖఅధికారి జి.గీతాబాయి బుధవారం ఆకస్మిక తనిఖీ చేసి సిబ్బంది విధుల్లో ఉన్నారా? లేరా? అని తెలుసుకున్నారు.విధులలో ఉన్న స్టాఫ్‌నర్స్‌ను రాత్రివేళ ఏఏ కేసులు వస్తున్నాయి. వైద్య సేవలుఎలా అందిస్తున్నారు, అని అడిగితెలుసుకున్నారు. డాక్టర్లు స్ట్రైక్‌లో ఉన్నకారణంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో వైద్య సేవలు అందరికీ అందేటట్లు చర్యలు చేపట్టినట్లు తెలిపారు. అలాగే రాత్రివేళ విధులలో ఉండవలసిన వారు క్రమం తప్పకుండా విధుల్లో ఉండాలని. రాత్రివేళ డెలివరీ కేసులు పాముకాటు. యాక్సిడెంట్ కేసులుగాని వచ్చిన యెడల వెంటనే వైద్య సహాయం అందించాలనిఅలసత్వం వహిస్తే చర్యలు తప్పవని అన్నారు.

# 3న శ్రీఉమా రామలింగేశ్వర స్వామి వారి ఆలయంలో కోటి దీపోత్సవం



**జంగారెడ్డిగూడెం,మేజర్‌న్యూస్:** పట్టణంలో శ్రీ ఉమా సహిత రామలింగేశ్వరస్వామి వారి దివ్యసన్నిధిలో కార్తికమాసం పురస్కరించుకొని నవంబర్ 3వ తేదీ సోమవారం సాయంత్రం 5 గంటల నుండి కోటి దీపోత్సవం జరుగుతుందని ఆలయ పునర్నిర్మాణ వ్యవస్థాపకులు మేకా సింహాద్రి తెలిపారు. 3వ తేదీ ఉదయం ముందుగా మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం జరుగుతుందని, సాయంత్రం 5 గంటల నుండి ఆలయ ప్రాంగణంలో సహస్ర జ్యోతిలింగార్చన, ఆవరణార్చనాలతో కూడి కోటి దీపప్రజ్వలన భక్తుల ద్వారా జరుగుతుందని ఆలయ ప్రధానార్చకులు మేడూరి రవితేజ శర్మ తెలిపారు. గత మూడు సంవత్సరాలుగా ఆలయంలో కోటిదీపోత్సవం కొనసాగిస్తూ అశ్వారావు పేట వాస్తవ్యులు మేడూరి సాంబశివ ప్రసాద్ శర్మ బ్రహ్మత్వంలో కార్యక్రమం జరుగుతుందని ఆలయ అభివృద్ధి కమిటీ పూర్వ అధ్యక్షులు బచ్చు రామమోహనరావు తెలిపారు. గతంలో కొల్లిపర రాధాకృష్ణ (చిట్టియ్య) వ్యవస్థాపకులుగా నెలకల్పిన ఆలయం పునరుద్ధరణ చేపట్టి పునర్నిర్మాణ వ్యవస్థా పకులుగా మేకా సింహాద్రి సారథ్యంలో ఆలయ అభివృద్ధి చేపట్టి ఆధ్యాత్మిక సేవలు భక్తులకు అందుబాటులో ఉంచుతూ అభివృద్ధి కమిటీ నేతృత్వంలో కోటి దీపోత్సవంలో పాల్గొనేవారు ఆలయ కమిటీని సంప్రదించాలని అభివృద్ధి కమిటీ చైర్మన్ ఊడా రాంగోపాల్ (గోపీ) కోరారు.ఆలయ ప్రాంగణంలో బుధవారం కార్యక్రమ ఆహ్వానపత్రం ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఆధ్యాత్మికవేత్త కేఎల్ఎన్ ధనకుమార్, అభివృద్ధి కమిటీ సభ్యులు పరసా రాంబాబు, స్వామి సేవకురాలు అంజలి, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## కొమరం భీమ్ ఆశయాలను ఆదర్శంగా తీసుకోవాలి



**బుట్టాయగూడెం, మేజర్‌న్యూస్ :** కొమరం భీమ్ ఆశయాలను నేటి యువత ముందుకు తీసుకువెళ్లాలని ఆదివాసీ సంక్షేమ పరిషత్ జిల్లా ప్రధాన కార్యదర్శి కుంజ కృష్ణంరాజు అన్నారు. ఆదివాసీ పోరాట యోధుడు కొమరం భీమ్ జయంతి వేడుకలను ఆదివాసి సంక్షేమ పరిషత్ ఆధ్వర్యంలో కోయా అంకంపాలెం గ్రామంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఏఎస్.పి జిల్లా ప్రధాన కార్యదర్శి కుంజ కృష్ణంరాజు పాల్గొని కొమరం భీం చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు .ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఆదివాసుల ఆరాధ్య దైవం కొమరం భీమ్ ఆశయాలను నేటి యువత ముందుకు తీసుకువెళ్లాలని కోరారు .స్వతంత్రం వచ్చి సుమారు 76 సంవత్సరాలు అవుతున్నప్పటికీ నేటికీ ఆదివాసి బతుకులు అగమ్య గోచరంగా ఉన్నాయని అన్నారు. ఆదివాసీల హక్కులను చట్టాలను పట్టిష్టంగా అమలు చేయడంలో ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయ ని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి సంక్షేమ పరిషత్తు మండల సహాయ కార్యదర్శి పుసం శ్రీను, ఆదివాసి విద్యార్థి సంక్షేమ పరిషత్ జిల్లా అధ్యక్షులు తెల్లం శ్రీనివాసరావు, మండల కార్యవర్గ సభ్యులు మోసం కన్నప రాజు, మొడియం రాముడు, నుపా పాపారావు, పుసం ముత్యాల రావు, నూప రాముడు, బాడిస రాజు గొడ్డ పెంటయ్య విద్యార్థులు పాల్గొన్నారు.

## మద్ది ఆలయంలో కార్తీక మాస మహోత్సవాలను ప్రారంభించిన ఎమ్మెల్యే రోషన్ కుమార్





**జంగారెడ్డిగూడెం,మేజర్‌న్యూస్:** మండలంలోని గుర్వాయిగూడెం శ్రీ మద్ది ఆంజనేయ స్వామి వారి ఆలయంలో బుధవారం కార్తీక మాస మహోత్సవాలు ప్రారంభం అయ్యాయి. దీంతో ఆలయ పూజారులు ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్ కు పూర్ణకుంభంతో ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జ్యోతి ప్రజ్వలన చేసి కార్తీక మాస మహోత్సవాలను ప్రారంభించి, ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ నెల 22వ తేదీ నుంచి నవంబర్ 20వ తేదీ వరకు జరిగే కార్తీక మహోత్సవాలు శ్రీమద్ది ఆంజనేయ స్వామి వారి ఆశీస్సులతో విజయవంతంగా జరగాలని అన్నారు.భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఎటువంటి తొక్కిసలాటలు జరగకుండా అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేస్తూ ఉండాలన్నారు.మహోత్సవాలు జరిగే అన్ని రోజులు ఎంపీడీవో పర్యవేక్షణలో శానిటేషన్ తోపాటు ప్రతిరోజు బ్లీచింగ్ ఉపయోగించాల ని,విద్యుత్ సమస్య లేకుండా ఎలక్ట్రికల్ అధికారులు ప్రతిరోజు పర్యవేక్షణ చేయాలని అన్నారు.దూర ప్రాంతాల నుంచి వస్తున్న భక్తులకు ఎటువంటి ఇబ్బందు కలగకుండా జంగారెడ్డిగూడెం డిఎస్పి పర్యవేక్షణ లో పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగుతుందని ఎమ్మెల్యే తెలిపారు.ఈ కార్యక్రమం లో ప్రజా ప్రతినిధులతో పాటు,జిల్లా నాయకులు మండల నాయకులు ఆలయ అధికారులు మండల అధికారులు కూటమి నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

## ఏలూరు వన్ టౌన్ ఎస్ఐగా సుధాకర్ బాధ్యతలు స్వీకారం



**ఏలూరు, మేజర్ న్యూస్:** ఏలూరు ఒకటో పట్టణ ఎస్ఐ గా వై సుధాకర్ బుధవారం ఉదయం ఉద్యోగ బాధ్యతలు స్వీకరించారు. ఆయన ప్రస్తుతం భీమడోలు ఎస్సైగా విధులు నిర్వహిస్తూ ఉండగా సాధారణ బదిలీలలో భాగంగా ఏలూరు ఒకటో పట్టణానికి బదిలీ అయ్యారు. ఉద్యోగ బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఆయన ఉన్నతాధికారులను మర్యాద పూర్వకంగా కలిశారు. శాంతి భద్రతలకు విఘాతం కలుగుకుండా పూర్తిస్థాయిలో చర్యలు చేపడతామని ఆయన తెలిపారు.

# కల్వర్టుకు తాత్కాలిక మరమ్మతులు

**ప్రజలకు అసౌకర్యం లేకుండా చేసాం**
**ఎమ్మెల్యే బాలరాజు**



**జీలుగుమిల్లి, మేజర్ న్యూస్:** మండలంలోని వంకవారి గూడెం వెళ్లే రహదారిలో కాలువ కల్వర్టుకు తూరలు ఏర్పాటు చేసి తాత్కాలికంగా ప్రజల ప్రయాణానికి అసౌకర్యం లేకుండా మరమ్మతులు చేయించామని పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు పేర్కొన్నారు. బుధవారం కల్వర్టు మరమ్మతుపనులు దగ్గరుండి ఆయన చేయించారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు కల్వర్టు పూర్తిగా దెబ్బతిని రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. బుధవా రం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు నేరుగా అక్కడికి చేరుకొని కల్వర్టు తాత్కాలిక పనులు చేపించి రాకపోకలు సాగేలా చేశారు. అనం తరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు మాట్లాడుతూతీవ్ర వర్షాల కారణ ంగా ప్రజల ప్రయాణానికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా చేసామన్నారు. కాలువ కల్వర్టు దెబ్బతనడంతో ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని తక్షణమే తాత్కాలిక మరమ్మతు పనులు చేపట్టామనిఅన్నారు. శాశ్వత పరిష్కారం కోసం సంబంధిత శాఖ అధికారులకు ఆదేశాలు ఇచ్చామని అన్నారు. త్వరలోనే కొత్త కల్వర్టు నిర్మాణానికి అవసరమైన నిధులు విడుదల చేయించేందుకు చర్యలు తీసుకుని నిర్మాణాలు పూర్తి చేస్తామని తెలిపారు.

## గౌరీదేవి అమ్మవారి ఆశీస్సులతో

## ప్రజలంతా సుభిక్షంగా ఉండాలి

**ఎమ్మెల్యే బడేటి చంటి**





**ఏలూరు,మేజర్‌న్యూస్:** శ్రీ గౌరీదేవి అమ్మవారి ఆశీస్సులతో ప్రజలంతా సుభిక్షంగా వర్ధిల్లాలని ఎమ్మెల్యే బడేటి చంటి ఆకాంక్షించారు.స్థానిక 9వ డివిజన్‌లో వేంచేసియున్న శ్రీ గౌరీదేవి అమ్మవారి 57వ మహోత్సవాల్లో భాగంగా బుధవారం అంగరంగ వైభవంగా నిర్వహించిన ఊరేగింపు కార్యక్రమాన్ని ఎమ్మెల్యే బడేటి చంటి ప్రత్యేక పూజలు నిర్వహించి, ప్రారంభించారు. తొలుత ఆయనకు ఆత్మీయ స్వాగతం లభించింది. అనంతరం ఆయన్ని కమిటీ సభ్యులు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బడేటి చంటి మాట్లాడుతూ ఉత్సవాలను ఇంతటి ఘనంగా నిర్వహించిన కమిటీ సభ్యులను ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో కార్పొరేటర్ సబ్బన శ్రీనివాస్, డివిజన్ ఇంచార్జ్ పొలమరశెట్టి గోపాలకృష్ణ, పెంటకోటి అప్పారావు,బొడ్డేటి సతీష్, పెంటకోటి నాగకుమార్, బొడ్డేటి బాలాజీ, కాళ్ళ శ్రీదేవి, బిశెట్టి అయ్యప్ప, ప్రసాద్, సాయి తదితరులు పాల్గొన్నారు.

### మనస్థాపానికి గురై వివాహిత మహిళ ఆత్మహత్యాయత్నం

**జంగారెడ్డిగూడెం,మేజర్ న్యూస్:** తడికలపూడి పోలీస్ స్టేషన్ పరిధిలోని వీరిశెట్టి గూడెం గ్రామానికి చెందిన గంగిరెడ్డి రాజేశ్వరి అనే వివాహిత ఒంటిపై పెట్రోల్ పోసుకొని నిప్పు అంటించుకుని ఆత్మహత్యాయత్నా నికి పాల్పడింది. గమనించిన బంధువులు వెంటనే ఆమెను చికిత్స నిమిత్తం ఏలూరు సర్వజన ఆస్పత్రికి తరలించారు. చీటీల వ్యాపారం చేస్తున్న ఈమె సరైన సమయానికి చీటీలు వసూలు కాకపోవడంతో ఆర్థికపరమైన ఇబ్బందులు రావడం,అంశాలతో మనస్థాపం చెంది ఆత్మ హత్యాయత్నానికి పాల్పడినట్లు పోలీసుల విచారణలో వివరాలు వెల్లడించారు.

### 21వ రోజు మాల ధరించిన భక్తులకు బిక్ష ఏర్పాటు

**టి.నర్సాపురం,మేజర్‌న్యూస్ :** శ్రీ అన్నపూర్ణ విశాలాక్షి సమిత కాశీ విశ్వేశ్వర స్వామి వారి దివ్య క్షేత్ర ప్రాంగణంలో అన్నదాన భవనం నందు 21 వ రోజు బుధవారం మాల ధరించిన భక్తులకు మొందూరు గ్రామానికి చెందిన బలుసు రామచంద్,ప్రవల్లిక కుటుంబ సభ్యుల సహకారంతో బిక్ష కార్యక్రమం నిర్వహించినట్టు ఆలయ కమిటీ తెలిపారు. ఈ సందర్భంగా అన్నదాన కమిటీ సభ్యులు మాట్లాడుతూ దాతల సహకారంతో మాల ధరించిన భక్తులతో పాటు ఆలయానికి విచ్చేసిన భక్తులందరికీ అన్న ప్రసాదం ఏర్పాటు చేసినట్లు వివరించారు.

### నిరుపేదలకు ఇళ్ల స్థలాల సమస్య పరిష్కరించండి

**జిల్లా కలెక్టర్‌తో ఎమ్మెల్యే రోషన్ కుమార్ భేటీ**



**ఏలూరు,మేజర్ న్యూస్:** జిల్లా కలెక్టర్ వారి కార్యాలయంలో బుధవారం ఎమ్మెల్యే రోషన్ కుమార్ కలెక్టర్ వెట్రిసెల్విని మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం నియోజకవర్గ సమస్యలపై చర్చించారు. నిరుపేదలకు ఇళ్ల స్థలాలు మంజూరు చేయుటకు చర్యలు తీసుకోవాలని కోరారు. చింతలపూడి,లింగపాలెం మండలాలను ఏలూరు రెవెన్యూ డివిజన్ లో విలీనం చేయాలని శాసనసభ్యులు సొంగా రోషన్ కుమార్ బుధవారం జిల్లా కలెక్టర్ కు వినతిపత్రం సమర్పించారు. గ్రామీణ ప్రాంతాల్లో సిసి రోడ్డు నిర్మాణం చేపట్టేందుకు తగిన నిధులు మంజూరు చేయాలని ఎమ్మెల్యే పేర్కొన్నారు.

# ప్రభుత్వ మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణ తగదు



**ఇరగవరం,మేజర్‌న్యూస్ :** ప్రభుత్వ మెడికల్ కళాశాలలను ప్రైవేటీకరణ నిలుపుదల చేయాలని ప్రజాసంఘాలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ బుధవారం మెడికల్ కళాశాల పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో ఇరగవరం మండల కేంద్రంలో సంతకాల సేకరణ నిర్వహించారు. ఈకార్యక్రమంలో గీత కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కామన మునిస్వామి మాట్లాడుతూ రాష్ట్రంలో 17 మెడికల్ కాలేజీలు కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసినదని, దానికి 60శాతం నిధులు కేంద్ర ప్రభుత్వం ఇస్తున్నా కేవలం 6వేల కోట్ల రూపాయలు ఖర్చు చేసి కళాశాల అభివృద్ధి చేయకుండా కూటమి ప్రభుత్వం ప్రైవేటు వ్యక్తులకు పి 3 కింద జీవో నెంబర్ 590 ద్వారా ఇవ్వడాన్ని వ్యతిరేకించాలని డిమాండ్ చేశారు.కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రజలకు మెరుగైన మంచి వైద్యా సౌకర్యాలు అందిస్తామని హామీ ఇచ్చి ప్రభుత్వ మెడికల్ కళాశాలలను ప్రైవేటు వ్యక్తులకు ఇవ్వడం కూటమి ప్రభుత్వం అసమర్ధత పాలనకు నిదర్శమని అన్నారు. విశాఖపట్నంలో గూగుల్ సంస్థకు 22 వేల కోట్ల రూపాయలు రాయితీలు ఇస్తున్న ప్రభుత్వం రాష్ట్రంలోని మెడికల్ కళాశాలను పూర్తి చేయడానికి 6వేల కోట్లు ఖర్చు చేయడం భారం అని చెప్పడం బాధాకరమని మునిస్వామి అన్నారు. నేడు టాటా ప్రైవేట్ సంస్థలకు భూములను అతి చౌకధరకు గజం 99 పైసలు నుంచి రూపాయి ఇవ్వడాన్ని ఆయన తప్పుపట్టారు. రాజధాని నిర్మాణానికి లక్ష కోట్లు ఖర్చుచేసే కూటమి ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ, బీసీ, మధ్య తరగతి పిల్లలుకు తక్కువ ఖర్చుతో వైద్య విద్యను అభ్యసించే అవకాశం ఉండే మెడికల్ కాలేజీలను ప్రైవేటు పరం చేయడం ప్రభుత్వం కూటమి ప్రభుత్వం అవినీతికి నిదర్శమని మునిస్వామి అన్నారు.. ఈ కార్యక్రమంలో పిల్లి కోటేశ్వరరావు,ఎం.ముసలయ్య, జుత్తుగా రామాంజనేయులు, జక్కం శెట్టి గంగాధర్ రావు, తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## పశు సంరక్షణ షెడ్లు సకాలంలో పూర్తి చేయాలి





**ఇరగవరం, మేజర్ న్యూస్ :** పశుసంరక్షణ షెడ్లు అర్హులైన రైతులకు సకాలంలో పూర్తి చేయాలని ఇరగవరం మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఏ.శ్రీనివాస్ ఉపాధిహామి సిబ్బందిని ఆదేశించారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమీక్షా సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు.కార్యక్రమంలో అసిస్టెంట్ ప్రాజెక్ట్ డైరెక్టర్ జి. వి. కె. మల్లికార్జునరావు మాట్లాడుతూ కంపోస్ట్ గుంతలు నిర్మాణం ఫీల్డ్ అసిస్టెంట్లు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కోరారు.ఉపాధిహామీ కూలీలు ఇ కె వై సి పూర్తిచేయాలని ఆదేశించారు.గ్రామాల్లో గుర్తించిన పనులు ఫైనల్ గ్రామసభ మరియు పి.ఆర్.ఏ మ్యాపింగ్ అప్లోడ్ చేయాలని సించించారు. తణుకు క్లస్టర్లోని పెనుమంట్ర, అత్తిలి, ఇరగవరం, తణుకు మండలాల ఫీల్డ్ అసిస్టెంట్‌లు, పంచాయతీ సిబ్బందిపాల్గొన్నారు.

### విద్యుత్ ఘతానికి గురై యువకుడు మృతి



**మండవల్లి,మేజర్ న్యూస్ :** మండవల్లి గ్రామానికి చెందిన చిగురుపాటి సుకుమార్ (24) ప్రైవేట్ ఎలక్ట్రిషన్‌గా పనిచేస్తున్నాడు. బుధవారం పెదపాడు మండలం ఏపూరు గ్రామంలో ఎలక్ట్రికల్ లైన్లు మార్చే పనికి వెళ్ళాడు. ఎలక్ట్రికల్ స్తంభం ఎక్కిన కొద్దిసేపటి కే అతను విద్యుత్ ఘాతానికి గురయ్యాడు. తోటి పనివారు అతన్ని ఏలూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా, అప్పటికే అతను మృతి చెందినట్లు వైద్యులు ధృవీకరించారు.

### జల జీవన్ మిషన్ పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే రోషన్ కుమార్





**జంగారెడ్డిగూడెం,మేజర్‌న్యూస్:** జల జీవన్ మిషన్ బోరుబావికి ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు.మండలంలోని పుట్ల గట్లగూడెంలో రూ.11.92 లక్షలతో జల జీవన్ మిషన్ నూతన మంచినీటి బోరుబావి మోటర్ ఏర్పాటుకు ఎమ్మెల్యే పనులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర అధ్యక్షులు దాసరి శేషు,పోల్నాటి బాబ్జి,ప్రజా ప్రతినిధులు,కూటమి నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

### అనుమానాస్పద స్థితిలో నిడదవోలుకు చెందిన వృద్ధుడి మృతి



**ఏలూరు,మేజర్ న్యూస్:** మృతుడి వివరాలు లభ్యం నిడదవోలు 4వ వార్డ్ కు చెందిన గంగుల బాబురావు స్థానిక హెబ్రోను వసతి గృహంలో నైట్ వాచ్మెన్ గా పనిచేస్తూ ఉంటాడు. ఇతనికి భార్య ఇద్దరు సంతానం. ఇద్దరికీ వివాహాలు కావడంతో భార్యతో కలిసి జీవిస్తున్నాడు. ఈరోజు ఉదయం 6 గంటల నుండి కనబడడం లేదని నిడదవోలులోని స్థానికంగా ఉన్న గ్రూపుల్లో వివరాలు షేర్ చేశారు. సోషల్ మీడియా ద్వారా ఏలూరు నగర శివారులో అతను మృతి చెందాడని సమాచారం తెలుసుకున్న బంధువులు ఏలూరు రూరల్ పోలీస్ స్టేషన్ చేరుకుని అతని వివరాలు తెలిపారు.రూరల్ ఎస్సై నాగబాబు అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# పిజిఆర్ఎస్ దరఖాస్తులకు నాణ్యమైన పరిష్కారం

**కలెక్టర్ కె.వెట్రి సెల్వి వెల్లడి**




**ఏలూరు,మేజర్‌న్యూస్ :** ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ (పిజిఆర్ఎస్) ద్వారా ప్రజల నుండి అందిన దరఖాస్తులకు నాణ్యమైన పరిష్కారంతోపాటు ప్రజల సంతృప్త స్థాయిని అడిగి తెలుసుకుంటున్నామని జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి భూపరిపాలన శాఖ ఛీఫ్ కమీషనర్ జి. జయలక్ష్మికి చెప్పారు. రాష్ట్ర సచివాలయం నుండి బుధవారం పీజీఆర్ఎస్ దరఖాస్తుల పరిష్కారం, పేదలకు ఇళ్లస్థలా పట్టాల పంపిణీ,సుమోటో క్యాస్ట్ వెరిఫికేషన్, జిల్లాల విభజన, తదితర అంశాలపై భూపరిపాలన శాఖ ఛీఫ్ కమీషనర్ జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈసందర్భంగా సిసిఎల్ఏ జయలక్ష్మి మాట్లాడుతూ పిజిఆర్ఎస్ ద్వారా అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలోపరిశీలించి నిర్దేశించిన సమయం లోగా నాణ్యమైన పరిష్కారానికి చర్యలు తీసుకోవాలన్నారు. పరిష్కారం అనంతరం ప్రజల సంతృప్తి స్థాయిని తెలుసుకోవాలన్నారు. ఇళ్లస్థల పట్టాలకోసం దరఖాస్తు చేసుకున్నవారిలో అర్హులను గుర్తించి ఇళ్ల స్థలాలు అందించాలన్నారు. పేదల గృహాల లేఅవుట్ లలో ఖాళీగా ఉన్న స్థలాలను గుర్తించి, అందరికీ ఇళ్ళు పథకంలో అర్హులైన వారికి కేటాయించేలా ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వెట్రిసెల్వి జిల్లాలో ప్రగతిని సిసిఎల్ఏ కి తెలియజేసారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ జిల్లాలో పీజీఆర్ఎస్‌లో 13వేల 562 దరఖాస్తులు అందగా వాటిలో 91.1శాతం మేర12వేల530 దరఖాస్తులు పరిష్కరించడం జరిగిందన్నారు. పీజీఆర్ఎస్ దరఖాస్తులోని అంశాలను అధికారులు ధరఖాస్తుదారుని కలిసి వివరాలు తెలుసుకుని, క్షేత్రస్థాయిలో పరిస్థితులుపరిశీలించి,నిబంధనల మేరకు పరిష్కరించడం జరుగుతున్న దన్నారు. దరఖాస్తులు పరిష్కారం అనంతరం పరిష్కార విధానంపై ప్రజల సంతృప్తి స్థాయిని అడిగి తెలుసుకుంటున్నామన్నారు. అందరికీ ఇళ్ళు విధానంలో అర్హులైన నిరుపేదలకు ఇళ్ల స్థల పట్టాల పంపిణీలో భాగంగా జిల్లాలో ఇంతవరకు 8420 దరఖాస్తులు అందాయని, వాటిలో 2341 మంది అర్హులుగా గుర్తించామని, నిబంధనల మేరకు లేని 4677 దరఖాస్తులను తిరస్కరించడం జరిగిందన్నారు. పేదల గృహాల లేఅవుట్ లలో ఖాళీగా ఉన్న స్థలాలను గుర్తించి, అర్హులైన పేదలకు అందించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. సుమోటో క్యాస్ట్ వెరిఫికేషన్‌లో 3 లక్షల 70 వేల 106 దరఖాస్తులు రాగా 3 లక్షల 38 వేల 855 దరఖాస్తులను పరిష్కరించడం జరిగిందని, నిబంధనల మేరకులేని 31 వేల054 దరఖాస్తులను తిరస్కరించడం జరిగిందన్నారు. జిల్లా జాయింట్ కలెక్టర్ యం.జె.అభిషేక్ గౌడ, డిఆర్ఓ వివిశ్వేశ్వరరావు, ప్రభృతులు పాల్గొన్నారు.

# దీక్షా పరులకు ఉచిత బిక్ష ఏర్పాటు చేయటం అభినందనీయం





**కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే అంజిబాబు**

**భీమవరం,మేజర్‌న్యూస్ :** దాతల సహకారంతో 30 రోజులపాటు స్వాములకు, భవానీలకు ఉచిత బిక్ష ఏర్పాటు చేయటం అభినందనీయమని రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్‌కమిటీ చైర్మన్ ఎమ్మెల్యేలు పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) అన్నారు.చెనమల్ల సత్యనారాయణ చారిటబుల్ ట్రస్ట్ సహకారంతో ఏపీఐఐసి డైరెక్టర్ చెనమల్ల చంద్రశేఖర్, చెనమల్ల గంగాధర్ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో కార్తీకమాసంలో 30 రోజుల పాటు దీక్షాదారులకు ఏర్పాటు చేసిన ఉచిత బిక్షా కార్యక్రమాన్ని బుధవారంఎమ్మెల్యే అంజిబాబు ప్రారంభించారు. అయ్యప్ప స్వాములకు, మావుళ్ళమ్మ మాలాదారులకు, శివ స్వాములకు, భీమవరం గొల్లవానితిప్ప రోడ్ లోని దుర్గాలక్ష్మీ ఆలయం ఎదురుగా దీక్షతోపాటు వివిధ మాలలు ధరించిన 1000 మందికి చెప్పున 30 రోజులపాటు ఉచిత బిక్ష ఏర్పాటు చేయడం శుభ పరిణామమన్నారు. చంద్రశేఖర్ మాట్లాడుతూ గత రెండేళు ,,గా దీక్షపరులకు ఉచిత బిక్ష కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని, ఈ ఏడాది నవంబర్ 21వ తేదీ వరకు ఈ కార్యక్రమం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో ఎఎంసి వైస్ చైర్మన్ బండి రమేష్, పత్తి హరివర్ధన్, సరిపిడకల రామారావు, కూటమి నాయకులు కార్యకర్తలు అభిమానులు వీర మహిళలు తెలుగు మహిళలు పాల్గొన్నారు.

# ప్రతి గిరిజనుడు విద్యావంతుడు కావాలి

**గిరిజన పల్లెల రూపురేఖలు మారుస్తా –శాసనసభ్యులు బాలరాజు వెల్లడి**



**జీలుగుమిల్లి, మేజర్ న్యూస్:**గిరిజనుల స్థితిగతులు మారాలంటే విద్యతో మాత్రమే సాధ్యమని ప్రతి ఒక్కరి తలరాత మార్చేది విద్య ఒకటే అని శాసనసభ్యులు చిర్రి బాలరాజు పేర్కొన్నారు. కొమరం భీమ్ జయంతి సందర్భంగా కొమరం భీమ్ యూత్ ఆధ్వర్యంలో జీలుగుమిల్లిలో నూతనంగా ఏర్పాటుచేసిన కొమరం భీమ్ విగ్రహాన్ని చిర్రి కృష్ణయ్య ఆవిష్కరించగా ముఖ్య అతిథులుగా శాసనసభ్యులు చిర్రి బాలరాజు, అశ్వారావుపేట నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు తాటి వెంకటేశ్వర్లు, ఏలూరు జిల్లా జనసేన కార్యదర్శి, కొమరం భీం విగ్రహం దాత గడ్డమణుగు రవికుమార్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బాలరాజు మాట్లాడుతూజాతి స్వాతంత్ర్యం కోసం పోరాడిన గొప్ప గిరిజన యోధుడు కొమరం భీమ్ అని కొనియాడారు. కొమరం భీమ్ చేసిన త్యాగాలు గిరిజన బిడ్డలకు స్ఫూర్తిదాయకం అన్నారు. ఆయన చూపిన మార్గంలో నేటి యువత నడవాలి అని అన్నారు.గిరిజనుల తలరాత మారాలంటే విద్య ఒక్కటే మార్గమని ప్రతి వ్యక్తి విద్యనభ్యసించాలని కోరారు. తమ గ్రామంలో ప్రతి ఇంట్లో ఇంటికి ఇద్దరు చొప్పున గ్రామమంతా ఉద్యోగులే అని పేర్కొన్నారు. గిరిజన గ్రామాలలో మౌలిక వసతులు కల్పిస్తే అభివృద్ధి సాధించేందుకు అవకాశం ఉంటుందని అటువంటి కార్యక్రమాలు తాము చేపడతామని యువతీ యువకులు విద్యను అభ్యసించి ఉన్నత స్థానానికి చేరుకోవాలని బాలరాజు పిలుపునిచ్చారు. అశ్వరావుపేట నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు తాటి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ తాము విద్య ద్వారానే ఉన్నత స్థానానికి ఎదిగామని తమ జాతి కూడా తమలాగే ఉన్నత స్థానానికి రావాలని ఆకాంక్షిస్తున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలోజనసేన మండల అధ్యక్షుడు పసుపులేటి రాము, జీలుగుమిల్లి సర్పంచ్ చిర్రి జగదాంబ, జడ్పీటీసీ మల్లం వసంతరావు, ఎంపిపి కోర్సా పోశమ్మ, ఎంపీటీసీలు సున్నం సురేష్, నాలి శ్రీనివాస్, మాజీ సర్పంచ్ కోర్సా వెంకటేశ్వరరావు, జనసేన నాయకులు పూనెం ఆదిత్య, అంబేద్కర్ యూత్ అధ్యక్షులు ధారా మనోజ్, కొమరం భీమ్ యూత్ చిర్రి శ్రీనివాస్, చిర్రి వెంకటేశ్వరరావు, పద్దం వెంకట కృష్ణ, తెల్లం హేమంత్ తాసిల్దార్ ఉదయ్, సబ్ ఇన్స్పెక్టర్ క్రాంతి కుమార్, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# తండ్రి, తనయుల పర్యటనలతో రాష్ట్రానికి మరిన్ని పెట్టుబడులు

**సిఎం చంద్రబాబు,మంత్రి లోకేష్ పర్యటనలతో రాష్ట్ర అభివృద్ధి ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ**



**తణుకు,మేజర్‌న్యూస్ :**ఒక పక్క ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, మరో పక్క రాష్ట్ర మంత్రి నారా లోకేష్ విదేశీ పర్యటనలతో రాష్ట్రానికి మరిన్ని పెట్టుబడులు వచ్చే అవకాశం ఉందని ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ ఆశాభావం వ్యక్తం చేశారు. చంద్రబాబు దుబాయి పర్యటనలో లోకేష్ ఆస్ట్రేలియా పర్యటనలతో తండ్రి, తనయుల కృషితో ఏపీ ప్రభుత్వం, స్థానిక సంస్థల భాగస్వామ్యంతో మరింత అభివృద్ధి జరుగుతుందని చెప్పారు. ఆయా దేశాల్లో ప్రతినిధులతో సమావేశాలు నిర్వహించి నవంబరు 14,15 తేదీల్లో విశాఖలో జరిగే భాగస్వామ్య సదస్సుకు ఆహ్వానించడంతో వీరి పర్యటనకు ప్రాధాన్యత చేకూరుతోందని అన్నారు. పెట్టుబడులను ఆకర్షించేందుకు సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్ ఇప్పటికే సింగపూర్‌లో పర్యటించారని గుర్తు చేశారు. మరోసారి దుబాయి, ఆస్ట్రేలియా పర్యటనలతో మరిన్ని పెట్టుబడులు వచ్చేందుకు అవకాశం ఉందని ఎమ్మెల్యే రాధాకృష్ణ వెల్లడించారు.

## అంతర్జాతీయ వైశ్య ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా మారం వెంకటేశ్వరరావు



**తాడేపల్లిగూడెం, మేజర్‌న్యూస్:** అంతర్జాతీయ వైశ్య ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా మారం వెంకటేశ్వరరావు నియమితుల య్యారు. మూడు సంవత్సరాల కాలం పరిమిత కలిగిన ఈ కమిటీలో 2025 నుండి 2028 వరకు రాష్ట్ర ఉపాధ్యక్షులుగా కొనసాగుతారని కమిటీ సభ్యులు తెలియజేశారు. అంతర్జాతీయ వైశ్య ఫెడరేషన్ సలహా బోర్డు చైర్మన్ గంజి రాజమౌళి గుప్త జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ ఉప్పల శ్రీనివాస్ గుప్త, రాష్ట్ర అధ్యక్షులు కోన శ్రీనివాసరావు నియామక పత్రాలను జారీ చేసినట్లు కమిటీ సభ్యులు ఒక ప్రకటనలో తెలియజేశారు. రాష్ట్ర ఉపాధ్యక్షులుగా ఎన్నికైన మారం వెంకటేశ్వరరావు జిల్లా ఆర్యవైశ్య ప్రముఖులు, తాడేపల్లిగూడెం శ్రీ ఆర్యవైశ్య సంఘం ప్రముఖులు, అభినందనలు తెలియజేశారు. కొత్త కాలంగా అటు దైవ కార్యక్రమాలకు, సామాజిక కార్యక్రమాలకు, పలు సేవా కార్యక్రమాలకు ఎక్కువ సమయం వినియోగిస్తూ ఉండడంతో రాష్ట్ర ఉపాధ్యక్షులుగా ఆ పదవికి వన్నె తెచ్చే విధంగా కృషి చేయగలరని పలువురు అభినందించారు. కొర్లేపర్ల రాము, నున్నా సుందర్ రావు, బోగవిల్లి రమేష్, వబిలిశెట్టి నటరాజ్ పలువురు ఆర్యవైశ్య ప్రముఖులు అభినందించారు

## ఘనంగా ఆకాశ దీపారాధన ప్రారంభం



**టి.నర్సాపురం, మేజర్‌న్యూస్:** శ్రీఅన్న పూర్ణ విశాలాక్షి సమేత కాశీ విశ్వేశ్వర స్వామి వారి క్షేత్రం లో బుధవారం కార్తీకమాస ప్రారంభం కావడంతో అధిక సంఖ్యలో మహిళ భక్తులు పూజ రయ్యారు. సాయం కాల సమయంలో శ్రీ కార్తీక దామోదర అనుగ్రహముకై ఆకాశ దీపారాధన రమేష్ రాజు దంపతులచే విశేషంగా ప్రారంభించారు.

వచ్చిన భక్తులకు సాయి రవీంద్ర శర్మ తీర్థ ప్రసాదాలు అందజేశారు.వచ్చిన భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా కమిటీ వారు అన్ని ఏర్పాట్లు చేశారు.